

# వార్త వేకువ

తెలుగు దినపత్రిక — నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290






ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 40 వెల : 4 పేజీలు : 08 మంగళవారం 09 - 06 - 2026

## విశాఖ స్టీల్ ప్లాంట్‌లో

# ఘోర ప్రమాదం

- హాట్ మెటల్ కిందపడి 8 మంది సజీవ దహన
- స్టీల్ ప్లాంట్‌లో ఎస్ఎంఎస్-2, ఎస్టీసీ 3 హీట్ ఎఫ్‌జీలో ప్రమాదం
- స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో చోటుచేసుకున్న ఘటన
- పలువురికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన
- ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు



**వార్త వేకువ , విశాఖపట్నం, జూన్ 08 :** విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సాయంత్రం 4:15 గంటల ప్రాంతంలో ప్లాంట్‌లోని ఎస్ఎంఎస్-2, ఎస్టీసీ-3 హీట్ ఎఫ్‌జీలో స్టీల్ మెటల్ లిక్విడ్ లాడిల్ పేలడంతో ఉక్కుద్రవం లీకై మంటలు చెలరేగడంతో ఈ ఘటన జరిగింది. 1500 డిగ్రీల వేడితో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ ద్వారా ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 8 మంది అక్కడికక్కడే మృతి చెందగా, ఆరుగురు కార్మికులకు గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మృతి చెందిన వారిలో కాంట్రాక్టు కార్మికులతో పాటు ఉద్యోగులు ఉన్నట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో భయాందోళనకు గురైన ఉద్యోగులు, కార్మికులు బయటకు - మిగతా 2 లో

## ఏపీలో రాజ్యసభ ఎన్నికలు



- నామినేషన్లు దాఖలు చేసిన కూటమి అభ్యర్థులు
- టీడీపీ అభ్యర్థులుగా సానా సతీష్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ
- అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో నామినేషన్ పత్రాలు దాఖలు
- అభ్యర్థులను శనివారమే ప్రకటించి బీ-ఫారాలు అందించిన చంద్రబాబు
- మిత్రపక్షం జనసేన తరఫున లింగమనేని రమేష్ కూడా నామినేషన్

**వార్త వేకువ , అమరావతి, జూన్ 08 :** ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరఫున రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపికైన సానా సతీష్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ సోమవారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో కలిసి వారు తమ నామినేషన్లను సమర్పించారు. అంతకుముందు, వారు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ముగ్గురి పేర్లను ఖరారు చేసి, - మిగతా 2 లో



## ‘మీ భూమి మీ హక్కు’

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- పశ్చిమగోదావరి జిల్లాలో ‘మీ భూమి - మీ హక్కు’ కార్యక్రమం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూములు కాజేసే ప్రయత్నం జరిగిందని ఆరోపణ
- భద్రతా ఫీచర్లతో రాజముద్ర వేసి కొత్త పాస్‌బుక్కులు ఇస్తున్నామని వెల్లడి

**వార్త వేకువ , అమరావతి, జూన్ 08 :** పరీక్షలు అంటే ఏమిటో, రిజర్వేషన్లు అంటే ఏమిటో తెలియని - మిగతా 2 లో

## తెలంగాణలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు



- పలు జిల్లాలకు వర్ష సూచన
- తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు
- నారాయణపేట, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల మీదుగా ఆగమనం
- జూన్ 11-12 తేదీల్లో హైదరాబాద్‌ను తాకనున్న రుతుపవనాలు
- పలు జిల్లాలకు భారీ వర్షాలు, ఈదురుగాలులతో హెచ్చరిక
- రానున్న 2-3 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే అవకాశం

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 08 :** తెలంగాణ రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు సోమవారం ప్రవేశించాయి. నారాయణపేట, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల మీదుగా ఇవి రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ అధికారికంగా ప్రకటించింది. దీంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న వేసవి తాపం నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. ఈ నెల 4వ తేదీన కేరళను తాకిన రుతుపవనాలు క్రమంగా కదులుతూ కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలను దాటి తెలంగాణలోకి ప్రవేశించాయి. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో రానున్న రెండు, మూడు - మిగతా 2 లో

## రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా ఢిల్లీలో పోస్టర్లు

- ఇండియా కూటమి సమావేశం జరుగుతున్న వేళ కీలక పరిణామం
- ఢిల్లీ ప్రధాన కూడళ్లలో రాహుల్ కి వ్యతిరేకంగా పోస్టర్లు
- రాహుల్ గాంధీకి నిలకడ లేదంటూ సెటైరిక్ పోస్టర్లు



**వార్త వేకువ , ఢిల్లీ, జూన్ 08 :** ఢిల్లీలో ప్రతిపక్ష ఇండియా కూటమి అత్యంత కీలక సమావేశం జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా వెలసిన పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. దేశ రాజధాని ప్రధాన కూడళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు ఈ పోస్టర్లను ఏర్పాటు చేశారు. రాహుల్ గాంధీకి రాజకీయ నిలకడ లేదని, తాము కాంగ్రెస్ పార్టీపై ఆధారపడబోమంటూ కూటమి నేతలే అంటున్నట్లు ఆ పోస్టర్లలో పేర్కొనడం గమనార్హం. శరద్ పవార్, ఎం.కే. స్టాలిన్, అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ వంటి కీలక నేతల ఫొటోలతో ఈ వివాదాస్పద పోస్టర్లను ముద్రించారు. మరోవైపు, ఐక్యతను చాటడం, భవిష్యత్తు వ్యూహాలను మార్చుకోవడమే ప్రధాన అజెండాగా ఇండియా కూటమి సమావేశం కొనసాగింది. ఈ భేటీకి కాంగ్రెస్ నుంచి సోనియా గాంధీ, రాహుల్, ఖర్గేలతో పాటు మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్ హాజరయ్యారు. ఉద్ధవ్ ఠాకరే వర్చువల్‌గా పాల్గొన్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని ప్రాంతీయ - మిగతా 2 లో

## జులైలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం



- కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్
- జులై నాటికి తొలి విడత ఒప్పందం కుదిరే అవకాశం
- పన్ను వివాదాలు ఉన్నప్పటికీ కొనసాగుతున్న చర్చలు
- భారత అతిపెద్ద వాణిజ్య భాగస్వాముల్లో భారత్
- ఒప్పందం ఖరారైతే భారతీయ ఎగుమతిదారులకు ప్రయోజనం

**వార్త వేకువ , ఢిల్లీ, జూన్ 08 :** సుదీర్ఘకాలంగా చర్చల దశలో ఉన్న భారత్-అమెరికా ప్రతిష్ఠాత్మక వాణిజ్య ఒప్పందం తుది దశకు చేరుకుంది. వచ్చే జులైలో ఈ ఒప్పందానికి సంబంధించిన మొదటి విడత ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సోమవారం - మిగతా 2 లో

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు తక్షణమే దాడులు ఆపాలన్న భారత్

- పశ్చిమాసియాలో మళ్లీ మొదలైన ఉద్రిక్తతలు
- అంతర్జాతీయ సమాజానికి ఆందోళనకరమన్న భారత్
- దాడులు ఆపాలని సూచన
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం ఉంటుందని ఆందోళన



2 లో

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ‘చేప ప్రసాదం’ పంపిణీ



- సజ్జనార్ కీలక సూచనలు
- చేప ప్రసాదం పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసినట్టు సజ్జనార్ వెల్లడి
- వివిధ రాష్ట్రాల నుంచి ఇప్పటికే 25 వేల మంది నగరానికి చేరుకున్నారన్న సీపీ
- అందరికీ సరిపడా ప్రసాదం అందుబాటులో ఉందని స్పష్టీకరణ

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 08 :** హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ‘చేప ప్రసాదం’ పంపిణీ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేసినట్లు సీపీ సజ్జనార్ వెల్లడించారు. రాత్రి 9 గంటల నుంచే ఈ పంపిణీ ప్రక్రియ ప్రారంభం. ఇప్పటికే మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి - మిగతా 2 లో



## రేవంత్ సర్కార్‌పై కవిత తీవ్ర విమర్శలు

- తెలంగాణలో స్కూళ్ల కుదింపుపై మొదలైన రాజకీయ దుమారం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంపై కవిత ఫైర్
- 27,000 పాఠశాలలను 4,000గా మార్చడం దారుణమన్న కవిత
- గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై సమీక్షించలేదని ఆరోపణ

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 08 :** రాష్ట్రంలో ఉన్న 27,000 పాఠశాలలను 4,000కు కుదించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమని టీఆర్ఎస్ చీఫ్, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత - మిగతా 2 లో

## ఎబోలాపై తెలంగాణ ప్రభుత్వం పూర్తి అప్రమత్తం

- శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో నిఘా కట్టుదిట్టం!
- ఎబోలాపై దామోదర్ రాజనర్సింహ సమీక్ష
- విమానాశ్రయంలో స్క్రీనింగ్, సర్విలెన్స్‌ను కట్టుదిట్టం చేసినట్టు వెల్లడి
- ఇద్దరు ప్రయాణికులకు ఎబోలా నెగెటివ్ వచ్చిందన్న మంత్రి
- విదేశీ ప్రయాణికులతో కమ్యూనికేషన్ సులువుగా ఉండేందుకు ఎయిర్‌పోర్ట్‌లో ఫ్రెంచ్, అరబిక్, స్వాహిలి భాషలు తెలిసిన సిబ్బందిని నియమించాలని మంత్రి సూచన



**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 08 :** ప్రపంచాన్ని టెన్షన్ పెడుతున్న ఎబోలా వైరస్ నియంత్రణపై తెలంగాణ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. రాష్ట్ర సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో స్క్రీనింగ్, సర్విలెన్స్‌ను మరింత కట్టుదిట్టం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై విమానాశ్రయం నుంచే 21 రోజుల పాటు కఠిన పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. విదేశీ ప్రయాణికులతో కమ్యూనికేషన్ సులువుగా ఉండేందుకు ఎయిర్‌పోర్ట్‌లో ఫ్రెంచ్, అరబిక్, స్వాహిలి భాషలు తెలిసిన సిబ్బందిని నియమించాలని మంత్రి సూచించారు. కాంటాక్ట్ ట్రేసింగ్ కోసం హెల్త్, పోలీస్, ఎయిర్‌పోర్ట్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. తప్పుడు సమాచారం లేదా తప్పుడు అడ్రస్‌లు ఇచ్చే ప్రయాణికులపై - మిగతా 2 లో

# సంపాదకీయం

## కృత్రిమ మాయలో మనిషి

'కృత్రిమ మేధ'గా మనం చెప్పుకునే 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' (ఏఐ) 'కపటి' అనే అర్థంలో నిజంగానే కృత్రిమంగా మారి ప్రపంచాన్ని భయపెడుతోంది. తెలుగులో 'నకిలీ తెలివి' లాంటి మాటల్ని వెతుక్కునే లోపలే అది నకిలీ విన్యాసాలలో చిత్రవిచిత్రమైన లోతులు చూస్తోంది. ఒక చేత్తో సానుకూలపు పూల బాణాలనూ, ఇంకోచేత్తో ప్రతికూలపు వాడిబాణాలనూ ప్రయోగిస్తూ జనాన్ని ఏకకాలంలో మోహపారవశ్యంలోనూ, భయవిభ్రమాల్లోనూ ముంచెత్తుతోంది. అనుకూల ఫలితాలపై ఆశపడుతూనే, ప్రతికూల ప్రభావాలనుంచి తప్పించుకునే మార్గాల వేటలో ప్రపంచం తలమునకలవుతోంది. భారత్, చైనా, రష్యా సహా పది దేశాలు సభ్యులుగా ఉన్న 'బ్రిక్స్' కూటమి కృత్రిమ మేధో వినియోగంలో, అభివృద్ధిలో, దానితో ముడిపడిన నైతిక సమస్యల నివారణలో, మేధో హక్కులూ, డేటా పరిరక్షణలో కలసి పనిచేసే దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా, సాంస్కృతిక రంగంలో కృత్రిమ మేధో దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరుపుతోంది; ఒక సమావేశానికి ప్రపంచ పురాతన నగరాలలో ఒకటైన వారణాసి వేదిక కాబోతోంది.కృత్రిమ మేధ ఏం చేస్తోందంటే, ఒక సాంకేతిక మహాద్భుతంగా మాయామేయ మాంత్రిక జగత్తును సృష్టిస్తూ పురాణ, ఇతిహాస, జానపద కథల కాలంలోకి తీసుకెడుతోంది. రామాయణంలో భర్త శాపానికి గురై అహల్య శిలగా మారిపోవడం, రాముని పాదాలు తాకగానే పూర్వరూపం తెచ్చుకోవడం గురించి చదివాం; 'జగదేకవీరుని కథ' సినిమాలో జలక్రీడలాడుతున్న దేవకన్యలను చూసిన పాపానికి వారి శాపానికి ఎరై కథానాయకుడు శిలగా మారిపోవడం, ఒక వృద్ధ మహిళ అతనికి శాపవిముక్తి కలిగించడం చూశాం. త్రిశంకుని స్వర్గానికి పంపించే ప్రయత్నంలో అతణ్ణి మధ్యలోనే స్తంభింపజేసి 'త్రిశంకు స్వర్గా'న్ని సృష్టించిన విశ్వామిత్రుని పునఃసృష్టి పాటవాన్ని కథల్లో దర్శించాం. రామాయణంలో ఇంద్రజిత్తు చేసే మబ్బుచాటు మాయావి యుద్ధాన్నీ, మహాభారతంలో సైంధవుని వధ సందర్భంలో కృష్ణుడు చక్రం అడ్డేసి కృత్రిమ సూర్యాస్తమయాన్ని సృష్టించడాన్నీ తిలకించాం. తన అర్ధాంగి పార్వతి అభ్యంగన స్నానానికి వెడుతూ నలుగుపిండి నుంచి సృష్టించి కాపలాపెట్టిన బాలుడు తనను అడ్డగించినందుకు శివుడు ఆగ్రహించి అతని శిరస్సును ఖండించడం; నిజం తెలిసి అతనికి ఏనుగు తలను అతికించి, బతికించడం గురించి విన్నాం. తలలు తీసి తలలు పెట్టడంతో సహా కృత్రిమ మేధ ఇలాంటి చిత్రవిచిత్ర సన్నివేశాలను అవలీలగా సృష్టించగలుగుతోంది. అవి కపటత్వపు అంచులు తాకుతూ ప్రసిద్ధ వ్యక్తుల శీలహననానికి పాల్పడుతూ వివాదాస్పదమవుతున్నాయి; నిజమో, అబద్ధమో తెలియని త్రిశంకు స్థితికి జనాన్ని నెడుతున్నాయి. రాజకీయ నాయకులు, సినీనటులతో సహా ప్రముఖుల రూపాలనూ, గొంతులనూ వాడుకుంటూ అభ్యంతరకర సన్నివేశాలను సృష్టించడం, వారు న్యాయస్థానాలను ఆశ్రయించడం చూస్తున్నాం. పూర్తి సాంకేతిక నైపుణ్యాలూ, సాంకేతికతను బాధ్యతాయుతంగా వాడుకోవాలనే స్పృహ లేనివారికి కూడా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడం వల్ల తలెత్తే ఇలాంటి వైపరీత్యాలతో కూడా పురాణ, ఇతిహాస కథలతో పోలిక కుదరడం మరో వైచిత్రి.ఉదాహరణకు, మహాభారతంలోని అశ్వత్థామతో ముడిపడిన ఒక ఉదంతాన్నే చూస్తే, కురుక్షేత్ర యుద్ధాంతంలో అతను ఉపపాండవులను వధించి పారిపోయినప్పుడు అతణ్ణి పట్టుకోవడానికి భీముడు బయలుదేరివెడతాడు; అశ్వత్థామ క్రూరుడనీ, చపలచిత్తుడనీ; అతని దగ్గర 'బ్రహ్మశిరోనామక'మనే దివ్యాస్త్రం ఉందనీ, దాని ప్రయోగమే తప్ప ఉపసంహారం అతనికి తెలియదనీ కృష్ణుడు అర్జునుడితో చెప్పి భీముని కాపాడుకోవడానికి తక్షణమే వెళ్ళాలంటాడు; ఊహించినట్టే అశ్వత్థామ దానిని ప్రయోగించడం, ప్రయోగోపసంహారాలు రెండూ తెలిసిన అర్జునుడు అదే అస్త్రంతో దానిని శాంతింపచేయబోవడం చూస్తాం. మనిషి-- తన మేధ సృష్టించిన కృత్రిమ మేధముందు తనే చిత్తవుతున్నాడు. మాంత్రికతనుంచి వాస్తవికతవైపు వెడుతున్న భ్రమలో ఉన్న మనిషిని కృత్రిమ మేధ తిరిగి మాంత్రికతవైపు మళ్ళిస్తూ పైచేయిని చాటుకుంటోంది. తను సృష్టించిన సాంకేతికత చేతిలో తనే ఓడి దిక్కులు చూసే పరిస్థితిని తెచ్చుకోవడం మనిషిని తొలినుంచి వెంటాడుతున్న శాపం.

# 'మీ భూమి - మీ హక్కు'

**మొదటిపేజీ తరువాయి -** వ్యక్తులు డీఎస్సీనియామకాలపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం సిద్ధాంతంలో నిర్వహించిన 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను దగా చేశారని, తాము అధికారంలోకి వచ్చాక దాదాపు 16 వేల టీచర్ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తుచేశారు. ఏం చెప్పాలో తెలియక నేరాలు చేసి, ఎదుటివారిపై దుష్ప్రచారం చేయడమే 'గొడ్డలి పార్టీ' పనిగా పెట్టుకుందని విమర్శించారు. గొడ్డలి పట్టుకునే చేతులకు నాగలి పట్టే రైతులు గుర్తుకురారని, కోడికత్తి డ్రామాలు ఆడేవాళ్లకు వరికోతలు ఎలా తెలుస్తాయని ఎద్దేవా చేశారు.

### భూ రికార్డుల ప్రక్షాళన.. రాజముద్రతో పాస్‌పుస్తకాలు

భూ వివాదాలకు తావులేని గోదావరి జిల్లాల్లో గత పాలకులు చిచ్చుపెట్టి రికార్డులు తారుమారు చేశారని చంద్రబాబు ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట ఓ నల్ల చట్టం తెచ్చి ప్రజల భూములను కాజేయాలని చూశారని, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన రికార్డులను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం చేశారని అన్నారు. "మేం అధికారంలోకి రాగానే ఆ నల్ల చట్టాన్ని రద్దు చేసి భూ యాజమాన్య హక్కుల్ని కాపాడాం. భూమి మీది, కానీ ఫొటోలు వారివి ముద్రించుకున్నారు. పొలం సరిహద్దు రాళ్లపై కూడా వారి బొమ్మలు వేసుకున్నారు" అని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారానికి బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి పటిష్టమైన చర్యలతో, కరెన్సీ నోట్ల తరహా భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే 6,688 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 26.46 లక్షల పాస్‌పుస్తకాలు జారీ చేశామని, నిర్దేశిత గడువులోగా మొత్తం 90 లక్షల పుస్తకాలను రైతులకు అందజేస్తామని తెలిపారు. రెవెన్యూ శాఖలో సమూల మార్పులు తెచ్చి, 1.37 లక్షల ఎకరాల సర్వీస్ ఇనామ్ భూములను 22ఏ నుంచి తప్పించామని పేర్కొన్నారు.

### రెండేళ్ల పాలన.. అభివృద్ధి, సంక్షేమం

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని చంద్రబాబు తెలిపారు. ఈ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మూడు ప్రాంతాల్లో సభలు పెడుతున్నామన్నారు. "అభివృద్ధిని తిరిగి ట్రాక్‌లో పెట్టాం. అందుకే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి, యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయి. సంక్షేమంలో దేశంలో ఎవరూ చేయలేని విధంగా ప్రజలకు మేలు చేస్తున్నాం. సూపర్ సిక్స్‌లో చెప్పిన వాటికంటే అదనంగానే ఇచ్చాం" అని అన్నారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రం వాటాతో కలిపి రైతులకు ఏటా రూ.20 వేలు అందిస్తున్నామని చెప్పారు.

### గోదావరి జిల్లాలకు పెద్దపీట

దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా ఉన్న గోదావరి జిల్లాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో ధాన్యం అమ్ముకోవడానికి రైతులు పడిన ఇబ్బందులను గుర్తుచేస్తూ, తాము 24 గంటల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని, ఫీడ్ ధరల పెరుగుదల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఆక్వా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.తెలంగాణలో ఎమ్మార్వో, జేసీ సంతకాలు ఫోర్జరీ చేసి రూ.1500 కోట్ల భూకుంభకోణానికి పాల్పడిన వినుకొండ మాజీ ఎమ్మెల్యేను వైసీపీ అధ్యక్షుడు ఎందుకు సస్పెండ్ చేయలేదని చంద్రబాబు ప్రశ్నించారు. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కూడా కల్తీ చేసి అపవిత్రం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత 'గొడ్డలి పార్టీ'కి లేదని, వారు రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే గంజాయి బ్యాచ్‌లను, గొడ్డలి పార్టీ వ్యక్తులను ప్రజలు దూరంగా పెట్టాలని పిలుపునిచ్చారు.

# జులైలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

**మొదటిపేజీ తరువాయి -** ప్రకటించారు. ఇటీవలి కాలంలో పన్నుల విషయంలో ఇరు దేశాల మధ్య స్వల్ప వివాదం తలెత్తిన ప్పటికీ.. చర్చలు మాత్రం వేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరిం చుకుంటూ పరస్పర మార్కెట్ భాగస్వామ్యాన్ని పెంపొందిం చుకోవడమే ఈ ద్వైపాక్షిక ఒప్పందం ముఖ్య ఉద్దేశమని గోయల్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల భారతీయ ఎగుమతిదారులకు అమెరికా మార్కెట్‌లో భారీ ప్రయోజనం చేకూరనుంది. గత కొన్ని వారాలుగా ఇరు దేశాల ఉన్నతా ధికారుల మధ్య చర్చలు ఊపందుకున్నాయని, అందరూ ఊహించిన దానికంటే ముందే ఒక మంచి నిర్ణయం వెలువడే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు.అంతకుముందు జూన్ 5న ఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో అమెరికా వాణిజ్య విభాగానికి చెందిన పూర్తి స్థాయి బృందం పాల్గొందని గోయల్ గుర్తుచేశారు. ఆ భేటీలోనే ఒప్పందానికి అడ్డంకిగా ఉన్న చాలా అంశాలపై ఒక స్పష్టత వచ్చిందన్నారు. జులై మధ్య నాటికి ఇరు దేశాల ఆర్థిక బంధాన్ని మరింత బలోపేతం చేసేలా మొదటి విడత ఒప్పందాన్ని అమలు చేసే స్థితికి చేరుకుం టామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.నిజానికి ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఈ వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాల మధ్య ఒక ప్రాథమిక అవగాహన కుదిరింది. కానీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన కొన్ని పన్నుల నిర్ణయాలపై చట్టపరమైన సవాళ్లు ఎదురుకావడంతో చర్చలు కాస్త నెమ్మదించాయి. ఇటీవల ఢిల్లీలో జరిగిన అధికారుల భేటీ తర్వాతే మళ్లీ ఈ ప్రక్రియ వేగం పుంజుకుంది.ప్రస్తుతం చర్చలు సానుకూలంగా సాగుతున్నప్పటికీ కొన్ని సవాళ్లు ఇంకా ఎదురవుతూనే ఉన్నాయి. భారత్ నుంచి వచ్చే దిగుమతులపై అదనంగా 12.5 శాతం పన్ను విధించాలని అమెరికా గత వారమే ఓ ప్రతిపాదన తెచ్చింది. నిర్బంధ శ్రమ ద్వారా తయారయ్యే వస్తువుల దిగుమ తులను అడ్డుకోవడంలో భారత్ తగిన చర్యలు తీసుకోలేదనే నెపంతో ఈ ప్రతిపాదన చేశారు. అయిన ప్పటికీ, వాణిజ్య బంధాన్ని దెబ్బతీ సుకో వద్దనే ఉద్దేశంతో ఇరు దేశాలు చర్చలను నిరంతరం కొన సాగిస్తు న్నాయి. అమెరికా ప్రస్తుతం భారత దేశానికి అతిపెద్ద వాణిజ్య భాగ స్వాములలో ఉంది. ప్రపం చవ్యాప్తంగా సరఫరా వ్యవస్థ లను సురక్షితం చేసుకోవడానికి దేశాలు ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ ఒప్పందం భారత్‌కు ఎంతో కీలకం కానుంది. మంత్రి పీయూష్ చెప్పిన టైమ్‌లైన్ ప్రకారం అన్నీ సజావుగా సాగితే జులై మధ్యకల్లా ఇరు దేశాల మధ్య సరికొత్త ఆర్థిక అధ్యాయం మొదలవుతుంది.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు తక్షణమే దాడులు ఆపాలన్న భారత్

**మొదటిపేజీ తరువాయి -** పశ్చిమాసియాలో మళ్లీ మొదలైన క్షిపణి దాడులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం అక్కడ నెలకొన్న పరిస్థితులు అంతర్జాతీయ సమాజానికి అత్యంత ఆందోళనకరంగా మారాయని కేంద్ర విదేశాంగ శాఖ సోమవారం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. ఇరు పక్షాలు తక్షణమే దాడులను ఆపి, ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని పిలుపునిచ్చింది.ఈ ఘర్షణలకు ఇప్పటికే 100 రోజులు దాటిపోయాయని, దీనివల్ల అమాయక ప్రజలు అపారమైన మానసిక, శారీరక క్షోభను అనుభవిస్తున్నారని భారత్ పేర్కొంది. ఈ యుద్ధ ప్రభావం కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ ఇంధన సరఫరాలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. పౌరులకు ఎలాంటి హాని కలగకుండా చూడాలని, దౌత్యపరమైన చర్చల ద్వారా శాంతిని నెలకొల్పాలని కోరింది.మరోవైపు ఉద్రిక్తతలు గరిష్ఠ స్థాయికి చేరడంతో ఢిల్లీలోని ఇరాన్ ఎంబసీ, ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం తమ పౌరులకు హెచ్చరికలు జారీ చేశాయి. భారతీయులు ఎవరూ ఇరాన్ ప్రాంతానికి ప్రయాణాలు చేయవద్దని సూచించాయి. ఇప్పటికే అక్కడ ఉన్న భారతీయ పౌరులు అందుబాటులో ఉన్న రవాణా సౌకర్యాల ద్వారా వీలైనంత త్వరగా ఆ దేశాన్ని విడిచి రావాలని అత్యవసర అడ్వైజరీ ఇచ్చాయి. ఇప్పటివరకు సుమారు 2,361 మంది భారతీయులను సురక్షితంగా



స్వదేశానికి తీసుకువచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి -** పరుగులు తీశారు. అగ్నిపమాక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. మృతులు అప్పారావు, ప్రభాకర్‌రావు, కృష్ణ, రమణ, త్రినాథ్, అప్పలరాజు, కుమార్‌తో మరో వ్యక్తి మృతి చెందినట్లు అధికారులు గుర్తించారు. గాయపడిన రావూరి మల్లికార్జునరావు, పల్లెల శ్రీనివాస్, అర్జున అప్పారావు, సత్యనంద్, సూరిబాబు, పైడిరాజులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడారు. పలువురు కార్మికులు చనిపోవడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితి, సహాయ చర్యలను ముఖ్యమంత్రికి స్టీల్ ప్లాంట్ అధికారులు వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో సహాయ చర్యలు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. స్టీల్ ప్లాంట్‌లో ప్రమాదంపై కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఆరా తీశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమిస్తున్నారు. ఈ ఊహించని దుర్ఘటనతో స్టీల్ ప్లాంటులో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి గల ప్రాథమిక కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు.

# ఏపీలో రాజ్యసభ ఎన్నికలు

**మొదటిపేజీ తరువాయి -** వారికి బీ-ఫారాలను అందజేశారు. సామాజిక సమీకరణాలు, పార్టీ పట్ల విధేయతను పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గానికి చెందిన సాన సతీష్‌కు తిరిగి అవకాశం కల్పించగా, యువతకు ప్రాతినిధ్యంగా చింతకాయల విజయ్‌ను, పార్టీకి సుదీర్ఘకాలంగా అండగా ఉంటున్న విద్యావేత్త భాష్యం రామకృష్ణను అభ్యర్థులుగా ఎంపిక చేశారు.కాకినాడకు చెందిన సాన సతీష్ ఇప్పటికే రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ, ప్రతిపక్షంలో ఉన్న కష్టకాలంలోనూ పార్టీకి ఆర్థికంగా, నైతికంగా అండగా నిలిచారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడి కుమారుడైన విజయ్, గతం ఎన్నికల్లో లోక్‌సభ టికెట్ ఆశించినప్పటికీ పార్టీ ఆదేశాల మేరకు వెనక్కి తగ్గి క్రమశిక్షణతో పనిచేశారు.ఇదే సమయంలో, కూటమిలోని జనసేన పార్టీ తరఫున లింగమనేని రమేష్ కూడా తన నామినేషన్ దాఖలు చేశారు. అయితే, టీడీపీ అభ్యర్థుల జాబితాలో మహిళలకు స్థానం కల్పించలేదని వైసీపీ విమర్శించింది. జూన్ 18న రాజ్యసభ ఎన్నికలు జరగనుండగా, అసెంబ్లీలో కూటమికి ఉన్న భారీ సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీఏ అభ్యర్థుల విజయం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా ఢిల్లీలో పోస్టర్లు

**మొదటిపేజీ తరువాయి -** పార్టీల ఓటమి, కూటమిలో తలెత్తిన అంతర్గత విభేదాలను సరిచేసుకుంటూ.. బీజేపీని బలంగా ఢీకొట్టేందుకు సరికొత్త వ్యూహాలను సిద్ధం చేయడంపై నేతలు సుదీర్ఘంగా చర్చించారు.అయితే, ఈ కీలక సమావేశానికి డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ దూరంగా ఉండటం గమనార్హం. కూటమి నుంచి తప్పుకోవాలనే ఆలోచనతోనే ఈ రెండు పార్టీలు హాజరుకాలేదని తెలుస్తోంది.

# తెలంగాణలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు

**మొదటిపేజీ తరువాయి -** రోజుల్లో తెలంగాణలోని మరిన్ని ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర ప్రాంతాలకు ఇవి విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, జూన్ 11-12 తేదీల మధ్య రుతుపవనాలు గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతాన్ని తాకే అవకాశం ఉంది. జూన్ 15 నుంచి 18వ తేదీలోగా రాష్ట్రంలోని మధ్య, ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఇవి పూర్తిగా విస్తరిస్తాయని భావిస్తున్నారు.మరోవైపు, రుతుపవనాల రాకతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. జూన్ 8, 9 తేదీల్లో వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయడంతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడొచ్చని సూచించింది. రుతుపవనాల ఆగమనంతో రైతులు ఖరీఫ్ సాగు పనులకు సిద్ధమవుతున్నారు.

# ఎబోలాపై తెలంగాణ ప్రభుత్వం పూర్తి అప్రమత్తం

**మొదటిపేజీ తరువాయి -** ఎపిడెమిక్ డిసీజెస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో నమోదైన ఇద్దరు అనుమానితులకు ఎబోలా నెగెటివ్ వచ్చిందని, అయితే నిర్ధారణ కోసం మరోసారి నమూనాలను పరీక్షకు పంపామని మంత్రి తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం గాంధీ ఆసుపత్రిలో ఐసోలేషన్ వార్డులను సిద్ధం చేశామన్నారు. సీసీఎంబీకి టెస్టింగ్ కిట్లు అందాయని, పరీక్షలు కూడా ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర ఆరోగ్యశాఖ, ఐసీఎంఆర్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని... కాబట్టి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

# నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 'చేప ప్రసాదం' పంపిణీ



**మొదటిపేజీ తరువాయి -** శ్రీహరి, అజారుద్దీన్‌లు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారని... దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 25 వేల మంది ఇప్పటికే నగరానికి చేరుకున్నారని ఆయన తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెయ్యి మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామని... ఈ భద్రతా చర్యలను గోల్కొండ డీసీపీ చంద్రమోహన్ పర్యవేక్షిస్తారని వెల్లడించారు. నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నామని, అత్యవసర వైద్య సేవల కోసం ఐదు అంబులెన్సులను సిద్ధంగా ఉంచామని చెప్పారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా వివిధ భాషల్లో భక్తులకు సూచనలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.అందరికీ సరిపడా ప్రసాదం అందుబాటులో ఉందని, ఎలాంటి పుకార్లను నమ్మవద్దని సీపీ స్పష్టం చేశారు. స్థానికులు రద్దీని బట్టి రేపైనా వచ్చి ప్రసాదం తీసుకోవచ్చని సూచించారు. షీ టీమ్స్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిరంతరం నిఘా ఉంచుతారని చెప్పారు. చేప ప్రసాదం కోసం వచ్చిన వాళ్లు రాత్రి వేళల్లో పోలీసులకు సహకరించాలని కోరారు.

# రేవంత్ సర్కార్‌పై కవిత తీవ్ర విమర్శలు



**మొదటిపేజీ తరువాయి -** ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వపు ఈ నిర్ణయం పేద విద్యార్థులను, ముఖ్యంగా బాలికలను విద్యకు దూరం చేసేలా ఉందని ఆమె ఆరోపించారు.సోమవారం విడుదల చేసిన ఒక వీడియో ప్రకటనలో కవిత ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుపట్టారు. ఈ నిర్ణయం అత్యంత దారుణమని ఆమె అభివర్ణించారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు మరణించినా, కనీసం సమీక్ష కూడా నిర్వహించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు పాఠశాలలు మూసివేతపై దృష్టి సారించడాన్ని ఆమె విమర్శించారు. విద్యాశాఖపై ప్రభుత్వానికి కనీస పట్టు లేదని ఈ నిర్ణయం స్పష్టం చేస్తోందని ఆమె వ్యాఖ్యానించారు.బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 27,000 ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులుండగా, 12,000 ప్రైవేట్ స్కూళ్లలో 35 లక్షల మంది చదువుతున్నారని ఆయన గణాంకాలను వెల్లడించారు. నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకేచోట విద్య, ఉచిత రవాణా, భోజన వసతులతో కూడిన 'సమీకృత పాఠశాలలను' ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.పాఠశాలల హేతుబద్ధీకరణ పేరుతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వాటిపై ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలతో రాష్ట్రం విద్యా రంగంపై చర్చ మరోసారి తీవ్రస్థాయికి చేరింది. కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

# సివిల్ డ్రెస్సులో వెళ్లి హైదరాబాద్ పబ్ గుట్టురట్టు చేసిన మహిళా డీసీపీ!

**హైదరాబాద్‌లోని ఓ పబ్‌లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై బట్టబయలు**

**స్వయంగా వెళ్లి గుట్టురట్టు చేసిన మహిళా డీసీపీ రితి రాజ్**

**వ్యభిచారం, మైనర్లకు అనుమతి వంటి పలు ఉల్లంఘనలు గుర్తింపు**

**పబ్ సిబ్బందిలో తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**బీఎన్‌ఎస్, పీటా చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం**



హైదరాబాద్ నగరంలోని ఒక ప్రముఖ పబ్‌లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న పక్కా సమాచారంతో ఓ సీనియర్ ఐపీఎస్ అధికారిణి నేరుగా రంగంలోకి దిగారు. సివిల్ డ్రెస్సులో వెళ్లి ఆకస్మిక దాడి నిర్వహించి, అక్కడ గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న వ్యభిచార దందాతో పాటు పలు అక్రమాలను బట్టబయలు చేశారు. ఈ ఘటన కూకట్‌పల్లి ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.కూకట్‌పల్లి డీసీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న 2018 బ్యాచ్ ఐపీఎస్ అధికారిణి రితి రాజ్, స్థానిక 'కింగ్స్ అండ్ క్వీన్స్' (క్లబ్ మస్తీ) పబ్‌పై ప్రత్యేక నిఘా పెట్టారు. పబ్‌లో అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో, ఆమె మొదట స్వయంగా మారువేషంలో వెళ్లి అక్కడి పరిస్థితులను నిర్ధారించుకున్నారు. అనంతరం పోలీసు బృందంతో కలిసి మెరుపు దాడి చేశారు.వివిధ మీడియా కథనాల ప్రకారం, కస్టమర్లను ఆకర్షించడం కోసం పబ్ యాజమాన్యం యువతులను పావులుగా వాడుకుంటూ వ్యభిచారాన్ని ప్రోత్సహిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. యువకులతో సదరు మహిళలు పరిచయాలు పెంచుకుని, వారితో చాటింగ్ చేస్తూ పబ్ కు రప్పించడం ఈ ప్లాన్ లో భాగం. వారి ద్వారా కస్టమర్ల నుంచి భారీగా బిల్లులు వసూలు చేస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దాడిలో నలుగురు మహిళలు, ఐదుగురు పురుషులు సహా మొత్తం తొమ్మిది మంది పబ్ సిబ్బందిని అదుపులోకి తీసుకుని, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ తనిఖీల్లో మరిన్ని నిబంధనలు ఉల్లంఘనలు కూడా వెలుగుచూశాయి. పబ్‌లోకి మైనర్లను అనుమతించడం, నిర్ణీత సమయం ముగిసిన తర్వాత కూడా మద్యం, ఆహారం సరఫరా చేయడం, పోలీసుల నుంచి అవసరమైన నిరభ్యంతర పత్రం లేకపోవడం వంటి అక్రమాలను గుర్తించారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్), పీటా చట్టాల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సదరు పబ్‌పై 2025లో కూడా గతంలో పలు కేసులు నమోదైనట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి.

# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**"శాంతిభద్రతల విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించం**

**ఎస్ఐ మేడాప్రసాద్ హెచ్చరిక**



**భద్రాద్రి జిల్లా, జూన్ 8 (వార్త వేకువ ) :** బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే, ఆకతాయిలకు, అసాంఘిక శక్తులకు ఎస్ఐ మేడా ప్రసాద్ ఝలక్ ఇచ్చారు. మండల పరిధిలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.ఎస్ఐ మేడా ప్రసాద్ మాట్లాడుతూ:,1 ఆకతాయిలకు వార్నింగ్, బస్టాండ్, పాఠశాలలు, కాలేజీల వద్ద అమ్మాయిలను వేధించడం, బైక్‌లపై ర్యాష్ డ్రైవింగ్, గ్రామాల్లో గొడవలకు దిగడం లాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.2. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా:గంజాయి, గుడుంబా, పేకాట శిబిరాలు, అక్రమ ఇసుక రవాణా, అక్రమ గోవుల రవాణా,మద్యం బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా పెట్టాం. సమాచారం అందిన వెంటనే దాడులు చేస్తాం.3. జీరో టాలరెన్స్: "శాంతిభద్రతల విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు. చట్టం ముందు అందరూ సమానమే" అని స్పష్టం చేశారు.4.అక్రమాలపై స్పెషల్ డ్రైవ్: పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావిత గ్రామాలైన సారపాక, లక్ష్మీపురం లో వలస కూలీల ముసుగులో నేరాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంచాం. ఇప్పటికే తీసుకున్న చర్యలు:,గత వారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 11 మందిని పట్టుకొని కోర్టులో హాజరుపరిచారు. అందులో ఇద్దరికి జైలు శిక్ష పడింది. బహిరంగంగా మద్యం సేవిస్తున్న కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి గస్తీని ముమ్మరం చేశారు.ప్రజలకు విజ్ఞప్తి:"మీ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయండి లేదా స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం" అని ఎస్ఐ కోరారు.డీఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నూతన డీజీపీ సూచనలను పక్కాగా అమలు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# గ్రామంలో సైడ్ డ్రైనేజ్,లోని మురికి చెత్తను జెసిబి యంత్రంతో తొలగించిన

**సర్పంచ్ మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్**



**భద్రాద్రి జిల్లా జూన్ 8 (వార్త వేకువ ):** పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఆదేశాలతో సోమవారం నాడు,మణుగూరు మండలంలో, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధి 4వ వార్డులో, సర్పంచ్ ఆధ్వర్యంలో, పంచాయతీ వ్యాప్తంగా రానున్న వర్షాకాలాన్ని, దృష్టిలో పెట్టుకొని, సీజన్ వ్యాధులు వ్యాపించకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి అని, ముందస్తుగా, గ్రామంలో, సైడ్ డ్రైనేజ్ లో పేరుకుపోయిన, మురికి చెత్తను,జెసిబి యంత్రం ద్వారా పూడికలను,తీపించి గ్రామంలోని ప్రజలకు ఉన్నటువంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, 4వ వార్డు సభ్యురాలు ఉకే కృష్ణవేణి, 5వ వార్డు సభ్యురాలు కోలపిన్ని మానస,...

# రైతు ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం...!

**ధర్మోజి గూడెంలో ధాన్యం నిల్వ కోసం గోదాం ప్రారంభం**

**చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



**చౌటుప్పల్, జూన్08 (వార్త వేకువ ):** రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటూ,అండదండగా ఉంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు.చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ధాన్యం నిల్వ కోసం నూతన గోదాంను సర్పంచ్ జువ్వి నర్సింహ్మాతో కలిసి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలుగా నూతన గోదామును ప్రారంభించామన్నారు.ఈ గోదాం సామర్థ్యం దాదాపు లక్ష ధాన్యం బస్తాలు వరకు ఉంటుందన్నారు.త్వరలోనే ధాన్యం కొనుగోలు పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్,ఐతరాజు లింగస్వామి,ఊదరి స్వామి,ఐతరాజు శివ,ఏపీఎం యాదయ్య,జీపీవో గాలయ్య,బద్రి గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత మోటార్ సైకిళ్లు పంపిణీ చేసిన

**టి జి ఎఫ్ డి సి చైర్మన్ పోదెం వీరయ్య**



**భద్రాద్రి జిల్లా జూన్ 8 (వార్త వేకువ ) :** మహబూబాబాద్ జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో,సోమవారం నిర్వహించిన దివ్యాంగులకు ఉచిత మోటార్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ టి జి ఎఫ్ డి సి, చైర్మన్, పొదెం వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్, నిధుల వినియోగంలో భాగంగా దివ్యాంగుల జీవనోపాధి, స్వయం ఆధారిత జీవనానికి తోడ్పడే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా రూపొందించిన మోటార్ సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 75 మంది దివ్యాంగులకు ఇలాంటి వాహనాలను అందజేసిన కార్పొరేషన్, ఈసారి మహబూబాబాద్ జిల్లాకు 50 యూనిట్లను మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు.జిల్లా కలెక్టర్ సిఫార్సుల మేరకు ఎంపికైన అర్హులైన లబ్ధిదారులకు ఈ వాహనాలను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాలలో ముందుకు సాగేందుకు ప్రభుత్వం మరియు ప్రభుత్వ రంగ సంస్థలు అండగా నిలుస్తున్నాయని, ఈ వాహనాలు వారి దైనందిన ప్రయాణ అవసరాలను సులభతరం చేయడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సిజిఎం వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి, కార్పొరేషన్ జిఎం స్కైలాబ్, జిల్లా అధికారులు, అటవీ శాఖ మరియు కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# శేషాద్రి నగర్ కాలనీ వాసుల సమస్యకు శాశ్వత పరిష్కారం

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ నాయకత్వం!**





**మహేశ్వరం నియోజకవర్గం జూన్ 8 (వార్త వేకువ ):** జి.హెచ్.ఎమ్.సి -బడంగ్ పేట్ సర్కిల్ -16,నాదర్గుల్ డివిజన్-(57)పరిధిలోని అల్మాస్గూడ గ్రామం, శేషాద్రి నగర్ కాలనీలో రూ. 87 లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్ల పనులు ఈ సోమవారం జూన్ 8వ తారీఖున ఘనంగా ప్రారంభం కానున్నాయి. గతంలో శేషాద్రి నగర్ కాలనీ వాసులు రోడ్ల సమస్యపై తీవ్ర ఇబ్బందులు పడుతూ, ఈ విషయాన్ని లిఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ శ్రీ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లారు. కాలనీవాసుల కష్టాలను గుర్తించిన రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి, ఈ సమస్యను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి, మాజీ మేయర్ శ్రీ చిగురింత పారిజాత నరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు.. బడంగ్ పేట్ డీసీ మరియు,శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ గారి దృష్టికి కూడా తీసుకెళ్లి సమస్య తీవ్రతను వివరించారు.ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ..నాయకత్వం చొరవతో మాజీ మేయర్ శ్రీమతి చిగురింత పారిజాత నరసింహారెడ్డి గారు స్వయంగా శేషాద్రి నగర్ కాలనీలో పర్యటించి, స్థానికులతో మాట్లాడి, త్వరలోనే సీసీ రోడ్ల శాంక్షన్ చేయించి పనులు పూర్తి చేయిస్తానని కాలనీ వాసులకు హామీ కూడా ఇచ్చారు. అధికారులతో నిరంతర ఫాలోఅప్, నాయకత్వం చేసిన ఉమ్మడి కృషి ఫలితంగా రూ. 87 లక్షల భారీ బడ్జెట్‌తో రోడ్ల పనులు శాంక్షన్ అయ్యాయి. సోమవారం జూన్ 8న ఈ పనులు అధికారికంగా ప్రారంభం కాబోతున్నాయి. ఈ సందర్భంగా శేషాద్రి నగర్ కాలనీ వాసుల తరఫున, కాంగ్రెస్ శ్రేణుల తరఫున మహేశ్వరం నియోజకవర్గ ఆశాజ్యోతి శ్రీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) గారికి, మాజీ మేయర్ శ్రీ చిగురింత పారిజాత నరసింహారెడ్డి గారికి, అలాగే ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ గారికి.. బడంగ్ పేట్-+ఎవీజ అధికారులకు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి గారు హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీని మోడల్ సిటీగా మార్చడమే లక్ష్యం..!

**చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**

**ప్రజల సమస్యల తక్షణ పరిష్కారానికి చొరవ**

**నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవు**

**కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్**

**వివిధ వార్డు సభల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజాప్రతినిధులు,అధికారులు,ప్రజలు**





**చౌటుప్పల్,జూన్08 (వార్త వేకువ ):** చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలో "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక"99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వివిధ వార్డులలో వార్డు సభలను సోమవారం అత్యంత విజయవంతంగా నిర్వహించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిధ్యాన, మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర నాయక్ ఆధ్వర్యంలో ఆయా వార్డుల కౌన్సిలర్ల అధ్యక్షతన ఈ సభలు నిర్వహించారు.వివిధ ప్రభుత్వ శాఖల(లైన్ డిపార్ట్‌మెంట్స్) సమన్వయంతో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని,వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు.మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారథ్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.తాను ప్రతిరోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం05:00 గంటల వరకు మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని,ప్రజలు ఏ సమస్య ఉన్న నేరుగా వచ్చి కలవచ్చని తెలిపారు. 8వ వార్డులో 8వ వార్డులో కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన వార్డు సభ నిర్వహించారు. ఈ సభలో ప్రధానంగా రోడ్లపై ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపు,ఇళ్ల కప్పులకు దగ్గరగా ఉన్న విద్యుత్ వైర్ల సమస్యలపై ప్రధానంగా చర్చించారు.లక్కారం వాస్తవ్యులకు గతంలో ఉన్న బస్ స్టాప్‌ను పునరుద్ధరించాలని,అలాగే వార్డులో యువత గంజాయి బారిన పడకుండా చూడాలని పోలీస్ మరియు సంబంధిత శాఖల అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరిస్తామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు17వ వార్డులో 17వ వార్డులో కౌన్సిలర్ చింతల ఉమా మహేశ్వరి సాయిలు అధ్యక్షతన ఈ సభ నిర్వహించగా,పోలీస్, ఆరోగ్య, విద్యుత్, రెవెన్యూ, వ్యవసాయ,ట్రాఫిక్ తదితర అన్ని శాఖల అధి కారులు పాల్గొన్నారు.ఈ సభలో ప్రధానంగా మహిళల కోసం ఒక" మహిళా భవనం"నిర్మాణం చేపట్టాలని మహిళలు కోరారు.ఈ కార్య క్రమంలో కో-ఆప్షన్ సభ్యులు పస్తం గంగారాములు పాల్గొన్నారు.18వ వార్డులో 18 వ వార్డు హనుమాన్ నగర్ వాటర్ ఫిల్టర్ దగ్గర వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ అధ్యక్షతన ఈ సభ నిర్వహించారు.ఈ సభలో పాల్గొన్న స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ.. ప్రజలు చెత్తను మున్సిపల్ చెత్త ఆటోకు మాత్రమే ఇవ్వాలని సూచించారు.అలా కాకుండా బహిరంగ ప్రదేశాల్లో,రోడ్ల ఇరుపక్కలా,డ్రైనేజీలలో చెత్త వేస్తే రూ.500 నుండి రూ.5000 వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.ఈ సభలో హెల్త్ ఆఫీసర్, అంగన్‌వాడీ,ఆశా వర్కర్లు,పోలీస్ సి.ఐ,వ్యవసాయ శాఖ ఏఈఓ మరియు ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.20వ వార్డులో 20వ వార్డులో కౌన్సిలర్ ఎండి హన్ను బాయి అధ్యక్షతన ఈ సభ నిర్వహించగా,ఈ సభలో కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ బాబా షరీఫ్,షేక్ నాబీబీ జానీ బాబాలతో పాటు షాదీఖానా చైర్మన్ కరీం,డాక్టర్ కాటమరాజు తదితరులు పాల్గొన్నారు.ఈ వార్డులోని ప్రధాన సమస్యలైనా స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని,స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి,త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని వార్డు కౌన్సిలర్ హన్నుబాయి మున్సిపల్ చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు.ప్రజలు ఇందిరమ్మ ఇళ్లు,పెన్షన్లు,పారిశుధ్య సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా చైర్మన్ వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.చౌటుప్పల్‌ను మోడల్ సిటీగా మార్చేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.16వ వార్డులో 16వ వార్డు సంతోషిమాత దేవాలయం దగ్గర వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు అధ్యక్షతన జరిగిన ఈ సభలో వివిధ శాఖల అధికారులు ప్రజలకు కింది విధంగా కీలక అవగాహన కల్పించారు.రెవెన్యూ శాఖ జీపీఓ ధనమ్మ,మున్సిపాలిటీలో సెన్సస్(జనగణన)కొరకు వచ్చే టీచర్లకు ప్రజలు సహకరించాలని,ఓటు హక్కు లేని వారు నమోదు చేసుకోవాలని,ఓటు మ్యాపింగ్ పూర్తి చేసుకోవాలని కోరారు.ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోని వారు త్వరగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఆరోగ్య శాఖ నుంచి పాల్గొన్న డాక్టర్ కాటమరాజు మాట్లాడుతూ వర్షాకాలం ఆరంభవుతున్నందున ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించి,తడి-పొడి చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా కేవలం మున్సిపల్ చెత్త ఆటోలకే ఇవ్వాలని సూచించారు.పోలీస్ శాఖ ఎస్ఐ కృష్ణ మాల్ మాట్లాడుతూ.. యువత,విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇళ్ల యజమానులు ఇతర రాష్ట్రాల వారికి ఇళ్లు అద్దెకు ఇచ్చేటప్పుడు వారి ఆధార్ కార్డు మరియు ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.ఈ వార్డు సభలో షాదీఖానా చైర్మన్ కరీం,ఎజాస్ పాషా,మాజీ ఎంపీపీ చిక్క నరసింహ,కానుగుల వెంకటయ్య,బండారు నరసింహ,ఉడుగు వెంకటేష్ గౌడ్,ఎండీ పాషా,ఖలీల్,ఆవుల యేసు తదితరులు పాల్గొని సభల విజయవంతానికి పూర్తిగా సహకరించారు.వీరితో పాటు మున్సిపల్ ఆర్ఓ అంజయ్య,సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్,వార్డు ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు,వర్క్ ఇన్స్పెక్టర్లు,సిబ్బంది,వార్డు ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రజలు పరిసరాలు పరిశుభ్రతగా ఉంచాలి

**ఎంపీడీవో ముత్యాలరావు**



**భద్రాద్రి జిల్లా జూన్ 8 (వార్త వేకువ ) :** అశ్వాపురం మండల పరిధిలోని గల, చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీలో, సోమవారం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సర్పంచ్ కొరస అలివేలు,అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు, చేశారు. గ్రామ సభకు ముఖ్య అతిథిగా మండల ఎంపీడీవో ముత్యాలరావు హాజరై వివిధ పథకాల గురించి,చింతిర్యాల పంచాయతీ ప్రజల సమస్యలపై మాట్లాడుతూ, గ్రామం లోని ప్రజలందరూ, రానున్న వర్షాకాలంలో ఇళ్లలో మురుగు నీరు నిల్వ ఉండకుండా,సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పరిసరాలు పరిశుభ్రత ఉంచాలని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

ఆర్డబ్ల్యూఎస్,ఏఈ, కిషోర్,మాట్లాడుతూ,తాగునీటి విషయంలో ప్రజలందరూ శుభ్రత పాటించాలని మురుగునీరు వస్తే, సర్పంచ్ గాని, పంచాయతీ సెక్రటరీ,కి తెలియజేయాలని పైప్ లైన్ లీకేజీ ఉన్న దగ్గర వెంటనే మరమ్మత్తులు చేయాలని, కోరుతూ గ్రామంలోని ప్రజలకు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని తగు సూచనలు చేశారు. పంచాయితీ లో 40 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు వచ్చిందని త్వరలోనే 60 వేల నీరు నిల్వ ఉండే వాటర్ ట్యాంక్ మంజూరు అయ్యి మీ గ్రామపంచాయతీలో కట్టడం జరుగుతుందని తెలిపారు వ్యవసాయ ఏఈఓ మాట్లాడుతూ పంటలను వేసే ముందు మేము చెప్పే సూచనలు పాటిస్తే అధిక దిగుబడి వస్తుందని చెప్పడం జరిగింది ఏపీవో సీతారామయ్య మాట్లాడుతూ, మేము చెప్పిన కొలతల ప్రకారం పని చేసినట్లయితే 307 రూపాయలు కూలీలకు, ఎకౌంట్లో పడతాయని చెప్పారు. ఎంఈఓ వీరస్వామి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని ప్రైవేటు స్కూళ్లలో ఇవేమీ ఉండవని, ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చదివించాలని ఆయన తెలిపారు. అంగన్వాడి సూపర్వైజర్ మాట్లాడుతూ, మీ పిల్లలకు సున్నా నుండి ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడీల పర్యవేక్షణలో పిల్లలకు మంచి పౌష్టికాహారం అందిస్తామని వారి ఆలనా పాలనా చూస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్ వార్డు సభ్యులు సౌభాగ్యం సురేష్ సాయమ్మ పంచాయతీ కార్యదర్శి జ్యోతి పి ఆర్ ఏ ఈ హౌసింగ్ ఏఈ ఇరిగేషన్ ఏఈ వెలుగు సిసి కళావతి ఏఎన్ఎం సాగరిక జిపి ఓ రమాదేవి అంగన్వాడి కార్యకర్తలు అరుణకుమారి మంగతాయి వివోఏ సునీత ఆశ వర్కర్ ప్రశాంతి పంచాయతీ సిబ్బంది మహిళలు ప్రజలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మండలంలోని స్కూళ్లలో ఇన్స్ట్రక్టర్,ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఎంఈఓ గురువారావు**



**చౌటుప్పల్,జూన్08 (వార్త వేకువ ) :** చౌటుప్పల్ మండలంలోని ప్రీ-ప్రైమరి పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఇన్స్ట్రక్టర్,ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి గురువా రావు ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని ఐదు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు ప్రీ-ప్రైమరీ విభాగానికి ఒక్కో ఇన్స్ట్రక్టర్,ఒక్కో ఆయా పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు.అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు ఈనెల 16 తేదీలోపు చౌటుప్పల్ మండల విద్యాధికారి కార్యాలయంలో తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు.

**పోస్టుల వివరాలు,అర్హత**

ఇన్స్ట్రక్టర్: విద్యార్హత ఇంటర్మీడియట్,డిఈడి ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాథమిక బోధనలో ప్రీ-ప్రైమరీ ట్రైనింగ్ అర్హత ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.వారికి నెలకు రూ,8వేల గౌరవ వేతనం చెల్లిస్తారు.

ఆయా: విద్యార్హత కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి.నెలకు రూ,7వేల గౌరవ వేతనం చెల్లిస్తారు.

వయోపరిమితి: అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

ముఖ్య నిబంధన: అభ్యర్థులు తప్పని సరిగాఆయా పాఠశాలల ఉన్న గ్రామాలకు చెందిన వారై ఉండాలి.

ఎంపిక విధానం ఈ నియామకాలు పూర్తిగా తాత్కాలిక ప్రతిపాదికన జరుగుతాయని,ప్రతి విద్యా సంవత్సరంలో 10 నెలల పాటు మాత్రమే గౌరవ వేతనం చెల్లించబడుతుందని ఎంఈఓ స్పష్టం చేశారు.ఏఏపిసి నిధుల ద్వారా ఈ వేతనాలు అందుతాయి.నియామక ప్రక్రియ కోసం ఏపీడిఓ,ఎంఈఓ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత ప్రీ-ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కూడిన నలుగురు సభ్యుల మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ తెలిపారు.

**పోస్టులు మంజూరైన పాఠశాలలు :**

మండలంలోని ఆరెగూడెం,పంతంగి,దండు మల్కాపురం,జై కేసారం,పీపల్ పహాడ్ ఎంపీపీఎస్ పాఠశాలలకు పోస్టులు మంజూరైనట్లు ఎంఈఓ తెలిపారు.

**కావలసిన పత్రాలు :**

ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, బోనఫైడ్,ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం మరియు నివాస ధ్రువీకరణ (రెసిడెన్షియల్ సర్టిఫికెట్)పత్రాలతో కూడిన దరఖాస్తులను జూన్ 16 గడువు తేదీలోగా ఎంఈఓ కార్యాలయంలో సమర్పించాలని ఎంఈఓ గురువా రావు పేర్కొన్నారు.

# ప్రకృతి ఒడిలో యోగా.. రాక్ గార్డెన్‌లో ప్రత్యేక ఆకర్షణ

**ఓర్వకల్లు రాక్ గార్డెన్‌లో పర్యాటక యోగా కార్యక్రమం**

**రాతి కొండల నడుమ 500 మందితో సామూహిక యోగా సాధన**

**యోగాతో ఆరోగ్యం, మానసిక ప్రశాంతత సొంతం**

**జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనాలని కలెక్టర్ సిరి పిలుపు**

















**కర్నూలు :** ప్రకృతి సోయగాల నడుమ, విశాలమైన రాతి కొండల మధ్య నెలకొన్న ఓర్వకల్లు రాక్ గార్డెన్ సోమవారం యోగా సాధనతో కళకళలాడింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పర్యాటక యోగా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది పాల్గొని సామూహిక యోగా సాధన చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను అందించే జీవన విధానమని పేర్కొన్నారు. ప్రస్తుత జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడిని అధిగమించేందుకు యోగా, ధ్యానం, ప్రాణాయామం అత్యంత ఉపయుక్తమని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు.యోగాంధ్ర కార్యక్రమాన్ని గ్రామ స్థాయి వరకు విస్తరించేందుకు జిల్లాలో ఇప్పటికే 200 మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ అందించామని కలెక్టర్ తెలిపారు. వారి ద్వారా గ్రామాలు, మండలాల్లో ప్రజలకు యోగా సాధనపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రస్తుత కాలంలో ఉద్యోగ బాధ్యతలు, పోటీ వాతావరణం, జీవనశైలి మార్పుల కారణంగా మానసిక ఒత్తిడి పెరుగుతోందని, అలాంటి పరిస్థితుల్లో యోగా ఆరోగ్యకరమైన జీవనానికి మార్గదర్శిగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించడం, కుటుంబ సభ్యులతో సమయం గడపడం, ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చన్నారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో యోగా పోటీలు నిర్వహిస్తున్నామని, ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లాలోని పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో కూడా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందిస్తున్నట్లు తెలిపారు.ముందుగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన అడ్వాన్స్ యోగా విన్యాసాలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, టూరిజం రీజినల్ డైరెక్టర్ ఓబులమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ రమణారెడ్డి, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, డ్వామా పీడీ నరసింహారెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డీపీఓ భాస్కర్, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, టూరిజం అధికారి లక్ష్మీనారాయణ, యోగాంధ్ర ఆయుష్ జిల్లా నోడల్ అధికారి డా. అమర్నాథ్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ చంద్రిక, సీనియర్ వైద్యులు డా. కేవీఎన్ ప్రసాద్, రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్, జిల్లా యోగా సంఘం ప్రధాన కార్యదర్శి మునిస్వామి, తహసీల్దార్ విద్యాసాగర్, ఎంపీడీవో నాగ అనసూయ, వివిధ శాఖల అధికారులు, రాక్ గార్డెన్ సిబ్బంది, యోగా సాధకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# అర్జీలను నిర్దేశించిన గడువులోపు నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టండి

**అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు :** అర్జీలను నిర్దేశించిన గడువులోపు నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వికలాంగులు, వృద్ధులతో స్వయంగా మాట్లాడి వారి నుండి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రీవెన్స్ స్వీకరణ ప్రక్రియ పూర్తయ్యిన వెంటనే, అదే రోజు అన్ని ఫిర్యాదులను ఆన్లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు హెచ్ఓడి లు అర్జిదారులకు స్వయంగా ఫోన్ చేసి వారి సమస్యను పరిష్కరించకపోతే దానికి గల కారణాలను వివరించాలన్నారు.. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను పెండింగ్ లేకుండా ఆడిట్ చేయాలన్నారు. ఫీడ్‌బ్యాక్‌లో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, సమస్యల పరిష్కారం మరింత నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ ఒక్క అర్జీ కూడా బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకూడదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అర్జీలు రీ ఓపెన్ కాకూడదన్నారు.. అదే విధంగా ఎట్ టు వ్యూ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను చూడాలన్నారు. అధికారులు అర్జిదారులతో మర్యాదగా, సహానుభూతితో వ్యవహరించాలన్నారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, డిఆర్డిఏ పిడి రమణ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో కర్నూలు జిల్లాకు భారీగా పెట్టుబడులు

**మంత్రి టీజీ భరత్ గుప్తా**

**రిలయన్స్, జైరాజ్ ఇస్పాత్ కంపెనీలతో యువతకు ఉద్యోగావకాశాలు**

**కర్నూలు నగర తెలగ కాపు బలిజ సేవా సంఘం ప్రతిభ పురస్కారాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టీజీ భరత్ గుప్తా**





**కర్నూలు :** రెండేళ్లలో కర్నూలు జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కర్నూలు నగరంలోని బి.క్యాంపులోని కాపు భవన్ వద్ద కర్నూలు నగర తెలగ కాపు బలిజ సేవా సంఘం ప్రతిభ పురస్కారాలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ చూపిన వారికి ఆయన పురస్కారాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండేళ్లలో కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు ఎన్నో పెట్టుబడులు తీసుకొచ్చామన్నారు. మొదటగా రిలయన్స్ ప్రాజెక్టును రూ.2500 కోట్లు అనుకుంటే.. ఇప్పుడు రూ.6వేల కోట్లు దాటిందన్నారు. దీని ద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు దక్కుతున్నాయన్నారు. దీంతో పాటు మరో రూ.3 వేల కోట్ల ప్రాజెక్టు చేపట్టేందుకు రిలయన్స్ ముందుకొచ్చిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఓర్వకల్లుకు వాటర్ లైన్ తీసుకురాలేదని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటర్ లైన్ తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఇక గత ప్రభుత్వంలో జైరాజ్ ఇస్పాత్ స్టీల్ కంపెనీని ఎన్నో ఇబ్బందులు పెట్టారన్నారు. దీని వల్ల కోట్లాది రూపాయలు ఈ కంపెనీ నష్టపోయిందన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాపై నమ్మకంతో రూ.6వేల కోట్లతో జైరాజ్ ఇస్పాత్ కంపెనీని విస్తరించేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని, సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దీనిపై నిరంతరం సమీక్షిస్తున్నట్లు చెప్పారు. యువత జాబ్ మేళాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువతకు స్కిల్స్ నేర్పించేందుకు ఇంజనీరింగ్ కాలేజీలతో మాట్లాడుతున్నట్లు చెప్పారు. ఇక అవినీతి మచ్చ లేకుండా తమ కుటుంబం రాజకీయాలు చేస్తోందన్నారు. మంచి చేసే నాయకులెవరో, మాటలు చెప్పే నాయకులెవరో కర్నూలు ప్రజలు గ్రహించాలని ఆయన కోరారు. నగరంలోని ప్రతి వార్డులో ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నట్లు మంత్రి టీజీ భరత్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు నాడు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్జా రామకృష్ణ, వార్డు ఇంచార్జి శ్రీధర్, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు సోమిశెట్టి నవీన్, బలిజ సంఘం నాయకులు సోమశేఖర్, స్వామి రెడ్డి, విజయ భాస్కర్, సాంబ శివ, ఆదర్శ అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయ సేవాధికారిక ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం




**కర్నూలు :** జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జి. కబర్థి, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి సూచనల మేరకు ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవాధికారిక సంస్థ సమావేశ భవనంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ మాట్లాడుతూ ఆహారం సురక్షితంగా ఉండటం ప్రతి మనిషి ఆరోగ్యానికి అత్యంత అవసరం అని,కలుషిత ఆహారం అనేక రకాల వ్యాధులకు కారణమవుతుందని ఆహార తయారీ, నిల్వ, రవాణా మరియు విక్రయంలో పరిశుభ్రత పాటించాలని,ప్రతి వ్యక్తి ఆహార భద్రతా ప్రమాణాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శివరామకృష్ణ రావు మాట్లాడుతూ పిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీలు సురక్షిత ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలన్నారు.ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజగోపాల్ మాట్లాడుతూ గడువు ముగిసిన ఆహార పదార్థాలను ఉపయోగించరాదని పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి వినియోగించాలని,తాగునీరు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఆహార వ్యర్థాలను తగ్గించడం కూడా ఆహార భద్రతలో భాగమేనని, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఆహార భద్రత ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో ఆహార భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఆహార నాణ్యతను నిర్ధారించడం ప్రతి వ్యాపారి బాధ్యత అన్నారు. అనంతరం జిల్లా న్యాయ సేవధికారిక సంస్థ,లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్, నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ,నైన్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీలు సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవ ప్రచార గోడ పత్రికలను ఆవిష్కరించారు.

# ఎరువుల పంపిణీ ప్రక్రియపై అవగాహన



**కర్నూలు :** కర్నూలు జిల్లా వ్యవసాయ అధికారి డి ఏ ఓ పి.ఎల్. వరలక్ష్మి కర్నూలు నగరంలోని మానా గ్రోమోర్ సెంటర్‌లో మరియు కల్లూరు మండలంలోని లక్ష్మీపురం గ్రామ యాప్ ద్వారా యూరియా, డీఏపీ ఎరువుల పంపిణీని పరిశీలించారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి విధానం, ఎరువుల పంపిణీ ప్రక్రియపై అవగాహన కల్పించారు. సంబంధిత శాఖలో నమోదైన రైతులు తమ పంట నమోదు ఆధారంగా లేదా అధీకృత రిటైలర్ల ద్వారా ఎరువులు పొందవచ్చని వివరించారు. రైతుల పంట మరియు సాగు విస్తీర్ణాన్ని ఆధారంగా తీసుకుని ఎరువుల అవసరాన్ని మూడు దఫాలుగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా ఎరువుల సక్రమ, సమతుల్య వినియోగం ప్రోత్సహించబడుతుందని వివరించారు. రైతులు సాగు చేస్తున్న పంటలో ఏవైనా మార్పులు ఉంటే వెంటనే సంబంధిత శాఖను సంప్రదించి పంట వివరాలను సవరించుకోవాలని సూచించారు.ద్వారా ఎరువుల పంపిణీ పారదర్శకంగా జరుగుతోందని, రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖా దస్తగిరి రెడ్డి, టెక్నికల్ ఏఓ కిశోర్, కల్లూరు ఏఓ విష్ణువర్ధన్ రెడ్డి మరియు కల్లూరు మండల వ్యవసాయ అధికారి ఎంఈఓ రూఫస్ రోనాల్డ్ పాల్గొన్నారు. రైతులు ఈ విధానంపై సంతృప్తి వ్యక్ చేస్తూ వ్యవసాయ శాఖ చేపట్టిన చర్యలను అభినందించారు. రైతులకు సకాలంలో ఎరువుల సరఫరా మరియు పంపిణీ కోసం వ్యవసాయ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని డీ ఏ వో పి.ఎల్. వరలక్ష్మి తెలిపారు.

# అరుదైన చికిత్స అందించి వ్యక్తిని కాపాడాము





**కర్నూలు :** ఆకాష్ ఆసుపత్రిలో ఆరుదైన చికిత్స అందించి క్లిష్టమైన ఆపరేషన్ చేసి ప్రాణాపాయం నుంచి పేషెంట్ ను కాపాడామని వైద్యులు తెలిపారు. కర్నూలు జిల్లా సీ.బెళగల్ మండలం యనగండ్ల గ్రామానికి చెందిన గుజ్జల నారాయణ (41) పలు ఆరోగ్య సమస్యల తో తీవ్ర అనారోగ్యంతో భాదపడు తూ కర్నూలు, హైదరాబాద్ లో పలు ఆసుపత్రులకు వెళ్లినా పేషెంట్ పరిస్థితి విషమంగా ఉందని చికిత్స చేయలేమని చెప్పడంతో కర్నూలు ఆకాష్ ఆసుపత్రికి మేనెల 15వ తేదీ వచ్చారు. ఆకాష్ ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు చేసి పరిస్థితి విషమంగా ఉందని పేషెంట్ బంధువులకు చెప్పారు. ధైర్యంగా ముందుకు వస్తే చికిత్స చేస్తామని చెప్పడంతో చికిత్స ప్రారంభించారు. అబ్డామినల్ అర్టా థ్రాంబస్ ఉన్నట్లు గుర్తించి ఆపరేషన్ చేశారు. పేషెంట్ కు 5 సార్లు డయాలసిస్ సైతం చేశామని డాక్టర్.వంశీ కృష్ణ, డాక్టర్. హరిత తెలిపారు. పెద్ద ప్రేగు సైతం దెబ్బతినడంతో అపరేషన్ చేశామని వైద్యులు తెలిపారు. 25 రోజుల పాటు పలు వైద్య సేవలు చేసిన తర్వాత పేషంట్ నారాయణ పూర్తిగా కోలుకోవడంతో ఈరోజు డిశ్చార్జ్ చేస్తున్నామని ఆకాష్ ఆసుపత్రి యండీ డాక్టర్. శ్రీహరి తెలిపారు. క్లిష్టమైన ఆపరేషన్ చేసి పేషెంట్ ను కాపాడిన వైద్యులకు పేషెంట్ బంధువులు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్. శ్రీవారి, డాక్టర్. హరిత,డాక్టర్. వంశీకృష్ణ, డాక్టర్. జశ్వంత్, డాక్టర్. శ్రీదర్ శర్మ పాల్గొన్నారు.ద

# భారత దేశంలోనే ఏకైక ప్లాటినం సర్టిఫైడ్ ఎక్మో సెంటర్ గా హరివాడి యశోద




**కర్నూలు :** ప్రపంచ స్థాయి ట్రాన్స్ ప్లాంట్ కేర్ మరియు ఎయిర్ అంబులెన్స్ సేవలలో భారతదేశం లోనే ఏకైక ప్లాటినం సర్టిఫైడ్ ఎక్మో సెంటర్ గా హైదరాబాద్ యశోద హాస్పిటల్ నిలిచిందని ఐసియూ డాక్టర్. నిషాంత్ అన్నారు. కర్నూలు లోని శివసాయి పాలిక్లినిక్ లో ఎక్మో చికిత్స పై డాక్టర్ నిషాంత్ అవగాహన కల్పించారు. గుండె మరియు ఊపిరితిత్తుల అవయవాలు సరిగా పనిచేయనప్పుడు ఎక్మో మిషన్ ద్వారా చికిత్స చేయొచ్చన్నారు. గుండె మరియు ఊపిరితిత్తులు సరిగా పనిచేయనప్పుడు ఎక్మో మిషన్ ఏర్పాటు చేసి అవి పూర్తిగా కోలుకునేంత వరకు చికిత్స అందించడంలో యశోద హాస్పిటల్ లో మెరుగైన చికిత్స అందిస్తున్నామన్నారు. యశోద హాస్పిటల్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎక్మో ప్రమాణాలకు గ్లోబల్ స్టాండర్డ్స్ కలిగిన ఎక్స్ ట్రాకార్పోరియల్ లైఫ్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ద్వారా లైఫ్ సపోర్ట్ లోఎక్సలెన్స్ కోసం అత్యున్నతమైన ప్లాటినం అవార్డు తీసుకున్నందుకు సంతోషం గా ఉందన్నారు. ఎక్మో అనేది ఆదునిక వైద్యం లో అత్యంత సంక్లిష్టమైన లైఫ్ సపోర్ట్ థెరపీలలో ఒకటి అన్నారు.

# పేదల సొంత ఇంటి కల సాకారం చేస్తున్నాంలి

**లబ్ధిదారులు వెంటనే గృహాలలో చేరుకోవాలి**

**పరిశ్రమలు ,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్త**

**ఈ రోజు 576 టిడ్కో గృహాల ను లబ్ధిదారులకు అప్పగిస్తున్నాం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**



**కర్నూలు :** పేదల సొంత ఇంటి కల సాకారం చేస్తున్నాం , అప్పగింత జరిగిన టిడ్కో గృహాలలో లబ్ధిదారులు వెంటనే చేరుకోవాలి అని పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్త లబ్ధిదారులను కోరారు.సోమవారం కర్నూలు నగరం సమీపంలో జగన్నాథ గట్టు ప్రాంతం టిడ్కో గృహాల సముదాయంలో 576 గృహాలు లబ్ధిదారులకు అప్పగించే కార్యక్రమములో పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్త పాల్గొని ప్రసంగిస్తూ... పేదవారికి సొంత ఇంటిని కలిగి ఉండడం ఒక కల అని దానిని కూటమి ప్రభుత్వం సాకారం చేస్తూ ఉన్నదని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం పదివేల గృహ సముదాయానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మధ్యలో వచ్చిన ప్రభుత్వం పనులు పూర్తి చేయలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం రావడం వలన పనులు ఊపందుకొని 2500 గృహాలు పూర్తి చేసి అప్పగించడం జరిగిందని. ఈరోజు 576 గృహాలు అప్పగించడం జరుగుతూ ఉందని ఇందులో కర్నూలు అసెంబ్లీ క్రిందకు వచ్చే 350 గృహాలు కూడా ఉన్నవని తెలిపారు. ఈ గృహ సముదాయానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చాలావరకు పూర్తి అయినవని లబ్ధిదారులు వెంటనే గృహాలలో చేరుకోవాలని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు వెంటనే చేస్తామని , నీటి సమస్య ఉండదని ఈ సమస్యను జిల్లా కలెక్టర్ పరిష్కరిస్తారని తెలిపారు. ఇక్కడ పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటుకు కర్నూలు ఎస్పీతో మాట్లాడడం జరిగిందని లబ్ధిదారులు చేరుకున్న వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సముదాయం పక్కనే ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమల సముదాయం వస్తుందని అందులో మీకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికే ప్రైవేట్ కాలేజీలు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ సముదాయానికి చెందిన రోడ్డు మ్యాప్స్ లాంటి బోర్డు వివరాలు , చీకటి లేకుండా అన్ని ప్రదేశాలలో లైట్లు ఏర్పాటు చేయాలని , చట్టబద్ధంగా కాలనీకి , గృహాలకు ఉండవలసిన అన్ని సౌకర్యాలు కాంట్రాక్టర్ చే వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా కంచి రాజేశ్వరి , పరమేశ్వరమ్మ , వరలక్ష్మి , కోదండ రాముడు , సావిత్రి , బొబ్బిలి రాజ్యం , కే భాగ్యమ్మ , వేదాంతం చక్రధర్ మొదలగు లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా ఇంటి తాళం , స్వాధీన పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ / కర్నూల్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఏ సిరి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే పదివేల ఇళ్లలో 2,500 గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయగా, ఈరోజు మరో 576 గృహాలను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి తెలిపారు.గృహాలను స్వీకరించిన లబ్ధిదారులు వెంటనే వాటిలో నివాసం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ గృహ సముదాయం భవిష్యత్తులో 40 వేల నుంచి 50 వేల మంది నివసించే పెద్ద టౌన్‌గా అభివృద్ధి చెందే అవకాశముందని పేర్కొన్నారు. ఇప్పటికే అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టామని, తాగునీటి సరఫరాలో కొంత సమస్య ఉన్నప్పటికీ దానిని త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం, పైప్‌లైన్ పనులను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేసి ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. లబ్ధిదారుల సౌకర్యార్థం పెన్షన్ల పంపిణీని స్థానికంగానే నిర్వహిస్తున్నామని, త్వరలోనే ఫెయిర్ ప్రైస్ షాప్ (ఎఫ్‌పీ షాప్), అంగన్‌వాడీ కేంద్రం, బస్సు రవాణా వంటి అవసరమైన సేవలను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. గృహ రుణాలకు సంబంధించి బ్యాంకులు ఒత్తిడి చేస్తున్న విషయాన్ని కొందరు లబ్ధిదారులు తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్న కలెక్టర్, లబ్ధిదారులు చెల్లించాల్సిన వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం ఇప్పటికే రూ.14 కోట్ల వరకు భరించిందని తెలిపారు. లబ్ధిదారులు ఇంట్లో నివాసం ప్రారంభించిన తర్వాత క్రమం తప్పకుండా ఈఎంఐలు చెల్లించాలని సూచించారు. అలాగే బ్యాంకుల ద్వారా రుణాల విషయంలో ఎటువంటి సమస్యలు ఎదురైనా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న గృహాలను సద్వినియోగం చేసుకుని కుటుంబాలు స్థిర నివాసం ఏర్పరచుకుని ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కర్నూలులో వేలాది పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే దిశగా టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండటం వెనుక రాష్ట్ర మంత్రి టి.జి. భరత్ నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక చొరవే ప్రధాన కారణమని చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. గృహాల నిర్మాణ పురోగతిపై అధికారులు ప్రతిరోజూ సమీక్షలు నిర్వహిస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించేలా మంత్రి చర్యలు తీసుకోవడం వల్లే పెద్ద ఎత్తున లబ్ధిదారులకు ఇళ్లను అందజేయడం సాధ్యమైందన్నారు. పరిశ్రమలు, మౌలిక వసతులు, గృహ నిర్మాణం వంటి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న చర్యలు కర్నూలు జిల్లా అభివృద్ధికి బలమైన పునాది వేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 576 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలను అందజేయడం సంతోషకర విషయమని, గృహాలు పొందిన ప్రతి కుటుంబం వెంటనే అక్కడే నివాసం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కాలనీల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెంది మున్సిపాలిటీ స్థాయికి ఎదిగే అవకాశాలు ఉన్నాయని, ప్రజల సహకారంతో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరింత ఫలవంతం అవుతాయని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా కర్నూల్ మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ లబ్ధిదారులకు పలు సూచనలు ఇచ్చారు.ఈ సమావేశానికి కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , కర్నూల్ మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ , టిడ్కో ఎస్.ఇ. శేష సాయి , ఈ.ఈ. పెంచలయ్య , డి.ఈ. మనోహర్ , బొందిళ్ళ కార్పొరేషన్ డైరెక్టర్ విక్రమ్ సింగ్ , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శేషగిరి , బిజెపి ప్రతినిధి గీతామాధురి , తెలుగుదేశం నాయకులు శ్రీకాంత్ , సోమిశెట్టి నవీన్ మరియులబ్ధిదారులు పాల్గొన్నారు.

# బత్తిని చేప ప్రసాదం..

# 176 ఏళ్ల నమ్మకం.. ఆస్తమా రోగుల ఆశ!

**నేటి నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బత్తిని చేప ప్రసాదం పంపిణీ**

**ఆస్తమా, శ్వాసకోశ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా అందించే ల**

**176 ఏళ్ల సంప్రదాయం**

**శాస్త్రీయతపై భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ తరలివస్తున్న**

**లక్షలాది మంది**

**ప్రభుత్వం ఆధ్వర్యంలో పటిష్ఠ భద్రత, ప్రత్యేక బస్సులతో భారీ ఏర్పాట్లు**



ప్రతి ఏటా మృగశిర కార్తె సందర్భంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే బత్తిని చేప ప్రసాదం పంపిణీకి హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ సర్వసన్నద్ధమైంది. ఉబ్బసం, ఇతర శ్వాసకోశ వ్యాధులతో బాధపడేవారికి దివ్యౌషధంగా భావించే ఈ ప్రసాదం పంపిణీ కార్యక్రమం, ఇవాళ (సోమవారం) రాత్రి 9 గంటలకు ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం మంగళవారం రాత్రి వరకు 24 గంటల పాటు నిరంతరాయంగా కొనసాగుతుంది. ఈ ప్రసాదం స్వీకరించేందుకు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి ఇప్పటికే వేలాది మంది నగరానికి చేరుకోవడంతో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ పరిసరాలు జనసంద్రంగా మారాయి.

**176 ఏళ్ల ఘన చరిత్ర**

బత్తిని చేప ప్రసాదానికి 176 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉంది. నిజాం పాలన కాలంలో బత్తిని వీరన్న గౌడ్‌కు ఒక సాధువు ఈ రహస్య వనమూలికా మిశ్రమాన్ని అందించారని, ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశించారని చారిత్రక కథనం. అప్పటి నుంచి ఐదు తరాలుగా బత్తిని కుటుంబ సభ్యులు ఈ సంప్రదాయాన్ని ఒక బాధ్యతగా కొనసాగిస్తున్నారు. మొదట్లో పాతబస్తీలోని వారి నివాసంలోనే చిన్నగా ప్రారంభమైన ఈ పంపిణీ, కాలక్రమేణా ప్రజల తాకిడి లక్షల్లోకి చేరడంతో ప్రభుత్వ సహకారంతో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు మారింది.

**ప్రసాదం స్వీకరణ విధానం**

ఈ ప్రసాదాన్ని ప్రత్యేకమైన పద్ధతిలో అందిస్తారు. కొరమీను చేప పిల్ల నోటిలో పసుపు రంగులో ఉండే వనమూలికల ముద్దను ఉంచి, దానిని వ్యాధిగ్రస్తులతో సజీవంగా మింగిస్తారు. ఈ చేప గొంతులోంచి జారుకుంటూ వెళ్లేటప్పుడు తన సహజ కదలికలతో శ్వాసనాళాల్లో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుందని, ఆ తర్వాత మూలికల ప్రభావంతో ఉపశమనం లభిస్తుందని నిర్వాహకులు, దీనిని స్వీకరించిన వారు బలంగా నమ్ముతారు. శాకాహారుల కోసం ఇదే మూలికా మిశ్రమాన్ని బెల్లంలో కలిపి అందిస్తారు. వరుసగా మూడేళ్లపాటు ఈ ప్రసాదం తీసుకుంటే ఉబ్బసం వ్యాధి పూర్తిగా నయమవుతుందని ప్రగాఢంగా విశ్వసిస్తారు.

**విశ్వాసం వర్సెస్ విజ్ఞానం**

అయితే, ఈ చేప ప్రసాదంపై శాస్త్రీయ వర్గాల నుంచి ఎన్నో ఏళ్లుగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో జన విజ్ఞాన వేదిక వంటి హేతువాద సంఘాలు దీని శాస్త్రీయతను ప్రశ్నిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించాయి. దీనికి ఎలాంటి క్లినికల్ ఆధారాలు లేనందున దీనిని 'మందు'గా కాకుండా 'ప్రసాదం'గా మాత్రమే పిలవాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనంతరం ప్రసాదంలోని మూలికలను ల్యాబ్‌లో పరీక్షించగా, అందులో ఎలాంటి హానికరమైన రసాయనాలు, స్టెరాయిడ్లు లేవని, కేవలం పసుపు, ఇంగువ వంటి సహజ పదార్థాలే ఉన్నట్లు తేలింది. శాస్త్ర విజ్ఞానం దీనిని కేవలం నమ్మకంగానే చూస్తున్నప్పటికీ, ఏటా లక్షలాది మంది కేవలం తమ అనుభవాలు, విశ్వాసంతోనే ఇక్కడికి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పంపిణీ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేసింది. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సౌకర్యం, భద్రతా సిబ్బంది, వైద్య శిబిరాలను అందుబాటులో ఉంచింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారి సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను కూడా నడుపుతోంది.

# కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది

**డీకే అరుణ**

**కేసీఆర్ పంథాలోనే రేవంత్ నడుస్తున్నారని ఎద్దేవా**

**పాలమూరు ప్రాజెక్టులపై చిత్తశుద్ధి లేదని ధ్వజం**

**జాతీయ హోదాపై కాంగ్రెస్ ఆరోపణల తిరస్కరణ**

**కిషన్ రెడ్డిని పొలిమేరల్లోకి రానీవబోమన్న రేవంత్ వ్యాఖ్యలపై ధ్వజం**

**తెలంగాణ ఏమైనా రేవంత్ జాగీరా అంటూ మండిపాటు**



పాలమూరు సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ఎన్నడూ ఈ ప్రాంత ప్రాజెక్టుల కోసం పోరాడలేదని విమర్శించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నడిచిన దారిలోనే రేవంత్ సైతం పయనిస్తున్నారని.. ఆ కారణంగా కేసీఆర్‌కు పట్టిన గతే ఆయనకూ పడుతుందని ఆమె ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌కు కేవలం ప్రచార ఆర్భాటాల మీద ఉన్న శ్రద్ధ.. అభివృద్ధిపై లేదని అరుణ ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందన్న కాంగ్రెస్ ఆరోపణలను ఆమె పూర్తిగా కొట్టిపారేశారు. ఉమ్మడి రాష్ట్ర విభజన సమయంలోనే ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా అంశాన్ని కాంగ్రెస్ పార్టీ ఎందుకు చట్టంలో పెట్టలేదని నిలదీశారు. రాష్ట్ర బీజేపీ నేతలు తప్పించుకు తిరుగుతున్నారని.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని తెలంగాణ పొలిమేర కూడా దాటనివ్వబోమంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డీకే అరుణ తీవ్రంగా మండిపడ్డారు. "పొలిమేర దాటనీయకపోవడానికి తెలంగాణ ఏమైనా రేవంత్ రెడ్డి జాగీరా" అంటూ ఘాటుగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రజల మధ్యకు వెళ్లలేకనే చుట్టూ భారీ సెక్యూరిటీ పెట్టుకుని తిరుగుతున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో రేవంత్‌నే తెలంగాణ పొలిమేరల్లోకి రాకుండా చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ చెబుతున్న అబద్ధాలను గమనిస్తున్నారని అరుణ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత వస్తోందని.. అదే సమయంలో బీజేపీకి ప్రజా మద్దతు క్రమంగా పెరుగుతోందని తెలిపారు. తెలంగాణలో తదుపరి తమ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు.

# మృగశిరకార్తె చేపలకు భారీ డిమాండ్

**200 శాతం పెరిగిన ధరలు**

**అయినా జోరుగా కొనుగోళ్లు**

**పలు జిల్లాల మార్కెట్లలో కిక్కిరిసిన జనం**

**గోదావరిఖనిలో చేపల విక్రయాలతో**

**సందడి వాతావరణం**

**రేట్లు పెరిగినా కొనుగోలు చేస్తున్న ప్రజలు**

**ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కొనుగోళ్లు**

**మృగశిర కార్తెకి చేపల ప్రసాదం**



రోహిణి కార్తె ఎండలకు అల్లాడిపోయిన జనం మృగశిర కార్తె రాకతో ఊపిరి పీల్చుకుంటున్నారు. మృగశిర కార్తె అంటేనే చేపల కార్తె అనేది నానుడి. ప్రతి ఏటా మృగశిర కార్తె తొలిరోజున ప్రజలంతా చేపలు తినటం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. ఈ సందర్భంగా చేపలకు భారీగా డిమాండ్ పెరిగింది. చేపల ధరలు ఆకాశాన్నంటాయి. నల్గొండ, మిర్యాలగూడలోని మార్కెట్లలో చేపల రేట్లు ఒక్కసారిగా పెరిగి ఆకాశానంటుతున్నాయి. సాధారణ రోజుల కంటే ఈరోజు వాటి ధరలు 200 శాతం అధికమయ్యాయి. ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ చేపలు కొనుగోలు చేయటానికి సిద్ధమయ్యారు. దీంతో రాష్ట్రంలోని పలు మార్కెట్లలో రద్దీ ఏర్పడింది. ధరలు పెరిగినప్పటికీ వాటిని లెక్కచేయకుండా ప్రజలు చేపలను జోరుగా కొనుగోలు చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద ఎత్తున చేపల విక్రయాలు కొనసాగాయి. మృగశిర కార్తె రోజు చేపలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటామనే ఉద్దేశంతో ప్రజలు పెద్ద ఎత్తున చేపలను కొనుగోలు చేశారు. పరిసర గ్రామాల చెరువుల నుంచి తీసుకువచ్చిన విభిన్న రకాల చేపలను వ్యాపారులు కోల్ బెల్ట్‌లో విక్రయించగా, సాధారణ రోజుల కంటే అధిక రేట్లు ఉన్నప్పటికీ కొనుగోలు చేయక తప్పడం లేదని కొనుగోలుదారులు చెప్పారు. రామగుండం, గోదావరిఖని, 8వ కాలనీలో ఎక్కడ చూసినా చేపల విక్రయాలతో సందడి వాతావరణం నెలకొంది. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో మార్కెట్లు, రైతు బజార్లలో చేపలు కొనుగోలు చేసేందుకు ప్రజలు క్యూ కట్టారు. మృగశిర కార్తెను దృష్టిలో పెట్టుకుని వ్యాపారులు పెద్ద ఎత్తున చేపలు తెప్పించి అమ్మారు. మార్కెట్లో మామూలు రోజుల్లో రొయ్యలు, బంగారు తీగలు కిలో రూ.160 విక్రయించే వ్యాపారులు నేడు రూ.200లకు విక్రయించారు. అదే నల్ల చేప అయితే రూ.400 చొప్పున అమ్మారు. చెరువు దగ్గర కిలోకు రూ.160కి చేపలు లభ్యమవుతుండటంతో జనం చెరువుల వద్దకే పెద్ద ఎత్తున వెళ్లి కొనుగోలు చేశారు. "మా తాతల కాలం నుంచే మృగశిర కార్తెకి చేపలు తినేవారు. అప్పటి నుంచి వచ్చిన ఆనవాయితీనే ఇప్పటివరకు కొనసాగుతుంది. అందుకే ఈరోజు జనం చేపలను కొనుగోలు చేస్తున్నారు. ఆరోగ్యంగా కూడా మంచే జరుగుతుందని నమ్మకం" – పైడయ్య, స్థానికుడు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గోపాలపురంలో మృగశిర కార్తె సందడి తెల్లవారుజామున నుంచే కనిపించింది. గ్రామంలోని 'తుర్సవారి చెరువు'లో స్థానికులు, జాలర్లు తెగ ఉత్సాహంగా చేపల వేట సాగించారు. చెరువుల నుంచి అప్పుడే పట్టిన తాజా చేపలను కొనుగోలు చేయడానికి జనం ఎగబడ్డారు. మరోవైపు కొత్తగూడ మండల కేంద్రంలో చేపల మార్కెట్లు జనంతో కిటకిటలాడాయి. మృగశిర కార్తె రోజు చేపలు తింటే ఆరోగ్యానికి మంచిదని, కిలోల కొద్దీ చేపలను కొనుగోలు చేసేందుకు ప్రజలు పోటీ పడ్డారు. అలాగే ప్రసిద్ధ 'పాఖాల చెరువు' నుంచి భారీ సైజు చేపలను మార్కెట్‌కు తీసుకురావడంతో జనం వాటిని కొనేందుకు అమితాసక్తి చూపారు. ధర ఎంతైనా సరే మృగశిర వేళ ముక్క లేనిదే ముద్ద దిగదంటూ ప్రతి ఇల్లూ చేపల పులుసు, ఫ్రైలతో పాటు వివిధ రకాల ఘుమఘుమలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే కాలాన్ని మృగశిర కార్తె అంటారు. ఎండాకాలం ముగిసిన తర్వాత తొలకరి జల్లులు, వర్షాలు మొదలయ్యే సమయం ఇది. ఈ కారణంగా వాతావరణంలో మార్పులు సంభవించడంతో, శరీరంలో కూడా అనేక మార్పులు సంభవిస్తాయి. రోగ నిరోధక శక్తి మందగిస్తుంది. సీజనల్ వ్యాధులు కూడా వస్తుంటాయి. ముఖ్యంగా ఆస్తమా వంటి శ్వాసకోశ వ్యాధులు తలెత్తే అవకాశం ఉంది. అందుకే మృగశిర కార్తె రోజున ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు చేపలను విరివిగా తినాలని పెద్దలు చెబుతుంటారు. దీనివల్ల శరీరంలో ఉష్ణోగ్రత ప్రేరేపించి, వర్షాకాలంలో వచ్చే వ్యాధులను అడ్డుకుంటుందని పెద్దల విశ్వాసం.

# ఆర్మీ ఉద్యోగి దారుణ హత్య

**కట్టుకున్న భార్య చేతిలోనే హతం**

**ఆర్మీలో సుబేదర్‌గా ఉన్న పొన్నం కుమార్ గౌడ్(49) హత్య**

**అర్ధరాత్రి కుమార్‌పై భార్య, అత్తామామ, బావమరిది కలిసి దాడి**

**ఉత్తరాఖండ్‌లో విధులు నిర్వహిస్తూ నెల క్రితం సెలవులపై వచ్చిన కుమార్**



అతను ఆర్మీ ఉద్యోగి. సెలవుల రీత్యా కుటుంబంతో గడపటానికి స్వస్థలానికి వచ్చాడు. ఇంకా కొన్ని రోజులైతే తిరిగి విధుల్లో చేరనున్న ఆ ఉద్యోగి హత్యకు గురయ్యాడు. కట్టుకున్న భార్య చేతిలోనే అతను అంతమయ్యాడు. ప్రస్తుతం ఈ ఘటన మెదక్‌లోని మిలిటరీ కాలనీలో కలకలం రేపింది. భార్య ఎందుకు చంపాల్సి వచ్చింది దీని వెనక ఉన్న కారణం ఏంటనే విషయం ఈ కథనం ద్వారా తెలుసుకుందాం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మెదక్ మండలం ర్యాలమడుగుకు చెందిన కుమార్ గౌడ్ (49) కొన్నేళ్ల కిందట కొల్చారం మండలం వరిగుంతం గ్రామానికి చెందిన పద్మను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమార్ గౌడ్ ఆర్మీ ఉద్యోగం చేస్తున్నాడు. అతను ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లో ఆర్మీ సుబేదార్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అతని భార్యాపిల్లలు మెదక్‌లోని మిలిటరీ కాలనీలో నివాసం ఉంటున్నారు. కుమార్ గౌడ్ గత నెల 11న సెలవుల మీద ఇంటికి వచ్చాడు. తిరిగి ఈ నెల 10న విధుల్లో చేరాల్సి ఉంది. కానీ కొంతకాలం నుంచి కుమార్ ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య ఈ అంశంతో పాటు పలు అంశాల కారణంగా కొన్నాళ్లుగా గొడవలు అవుతున్నాయి. దీనిపై పెద్దల సమక్షంలో పంచాయితీ జరిగింది. అప్పుడు గొడవలు కొంచెం సద్దుమణిగాయి. కానీ 15 రోజుల కిందట దంపతుల మధ్య మళ్లీ తగాదా ఏర్పడింది. దీంతో పద్మ తన పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లిపోయింది. పద్మ మెదక్‌లో ఉంటున్న ఇంట్లో సీసీ కెమెరాలు ఉన్నాయి. ఇవి పద్మ ఫోన్‌కు అనుసంధానమై ఉన్నాయి. ఈ నేపథ్యంలో కుమార్ శనివారం రాత్రి ఇద్దరు అమ్మాయిలతో ఉన్నట్లు కెమెరా ద్వారా పద్మ చూసింది. వెంటనే పద్మ ఆమె తల్లిదండ్రులు, సోదరుడు కలిసి కుమార్ గౌడ్ ఇంటికి వచ్చారు. జరిగిన విషయంపై వారంతా కుమార్ గౌడ్‌తో గొడవపడి, ఆగ్రహంతో అతనిపై దాడికి దిగారు. వెళ్లిన నలుగురు కలిసి కర్రలతో దాడి చేయడంతో అతను మృతి చెందాడు. కుమార్ గౌడ్ మృతి చెందినట్లు తెలియగానే వారంతా ఏమీ తెలియనట్లు ఆదివారం అతని సోదరుడు రవీందర్‌కు ఫోన్ చేశారు. మీ తమ్ముడికి శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉండటంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వచ్చామని చెప్పారు. విషయం తెలుసుకుని వెంటనే ఆసుపత్రికి రాగా, కుమార్ విగతజీవిగా కనిపించాడు. రవీందర్ గౌడ్ తన తమ్ముడి మృతదేహాన్ని పరిశీలించగా శరీరంపై గాయాలు కనిపించాయి. అనుమానం వచ్చి వెంటనే రవీందర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు వచ్చి పద్మను ప్రశ్నించగా అసలు విషయం బయటపడింది. దీనిపై కేసు నమోదు చేసుకుని పద్మతో పాటు ఆమె తల్లిందండ్రులు ఎల్లమ్మ, కిష్టాగౌడ్, తమ్ముడు సంతోశ్ గౌడ్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో మరికొంతమంది ఉన్నట్లు అనుమానం ఉందని, వారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని మెదక్ పట్టణ సీఐ మహేశ్ తెలిపారు.ం

# ప్రతిరోజూ ఆటలు - శనివారం నో బ్యాగ్ డే

**పరీక్షల తేదీలు, పండగల సెలవులు ఇవే**

**2026-27 విద్యా సంవత్సరం షెడ్యూల్ విడుదల**

**మొత్తం 227 రోజుల పాటు తరగతులు**

**ముఖ్యమైన పండగల సెలవులు**

**ఎఫ్ఏ పరీక్షల షెడ్యూల్ ప్రకటన**



పాఠశాలల్లో పిల్లలకు పాఠ్యాంశాల బోధనతో పాటు ప్రతి రోజూ క్రీడలు నిర్వహించాలని, పిల్లలతో మ్యాగజైన్లు, కథలు లేదా పత్రికలు లాంటి వాటిని 30 నిమిషాల పాటు చదివించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రార్థన చేసే సమయంలో లేదా అది పూర్తైన తర్వాత తరగతి గదిలో 5 నిమిషాల పాటు విద్యార్థులకు ధ్యానం లేదా యోగా తప్పనిసరని తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ 2026-27 విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. సీఎం రేవంత్ రెడ్డి క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న నేపథ్యంలో ఈసారి అకడమిక్ క్యాలెండర్‌లోనే ప్రతి రోజూ ఆటలు/క్రీడలు నిర్వహించాలని విద్యాశాఖ పొందుపరిచినట్లు భావిస్తున్నారు. ప్రతి నెలా మూడో శనివారం నో బ్యాగ్ డే అమలు చేయనున్నారు. ఈ సారి మొత్తం 227 రోజుల పాటు స్కూల్స్ పని చేస్తాయి. పదో తరగతి సిలబస్‌ను వచ్చే సంవత్సరం జనవరి 10వ తేదీ నాటికి, మిగిలిన తరగతులకు ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేయాలని వెల్లడించింది. ఈసారి కూడా వచ్చే ఏడాది ఏప్రిల్ 23వ తేదీ చివరి పనిదినంగా ప్రకటించింది. అంటే వచ్చే సంవత్సరం ఏప్రిల్ 24 నుంచి జూన్ 13వ తేదీ వరకు వేసవి కాలం సెలవులు ఇవ్వనున్నారు. 2027 మార్చి 15 నుంచి చివరి పని దినం వరకు ఒంటి పూట బడులు నిర్వహించనున్నారు. మొదటిసారిగా ఈ విషయాన్ని కూడా విద్యా క్యాలెండర్‌లో పొందుపరచారు.

**చేపట్టాల్సిన కార్యక్రమాలు :**

1 నుంచి 9 తరగతుల స్టూడెంట్స్‌కు భోజన విరామం తర్వాత సెప్టెంబర్ వరకు ప్రతి రోజూ ఒక సబ్జెక్టుపై రెమిడియల్ తరగతులు నిర్వహించాలి. దానివల్ల వెనకబడ్డ స్టూడెంట్స్ సబ్జెక్టులపై అవగాహన పెంచుకుంటారు. గత నెల 14న ప్రారంభమైన బడిబాట కార్యక్రమాన్ని ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగించనున్నారు. గత సంవత్సరం స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్‌లను ఆరు నుంచి ఏడుకు పెంచారు. ఈసారి మళ్లీ ఆరుకు తగ్గించారు. వాటిని జులై, ఆగస్టు, సెప్టెంబరు, నవంబరు, డిసెంబరు, ఫిబ్రవరిలో నిర్వహిస్తారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మీటింగ్‌లను ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తారు. 2025-26కు రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన (ఆర్ఎస్‌బీవీపీ) జాతీయ స్థాయి ఎగ్జిబిషన్ పోటీలను అక్టోబర్ నెలలో నిర్వహించాలి. 2026-27 ఆర్ఎస్‌బీవీపీ జిల్లా స్థాయి పోటీలను నవంబరు, డిసెంబరులో, రాష్ట్ర స్థాయి పోటీలను డిసెంబరు/జనవరిలో జరపాలి. 2026-27 సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్‌ను జనవరిలో నిర్వహించాలి. 2024-25 ఇన్‌స్పైర్ జాతీయ పోటీలను ఆగస్టు/సెప్టెంబరులో, 2025-26కు సంబంధించి జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ పోటీలను అక్టోబరు/నవంబరులో, రాష్ట్రస్థాయి ప్రాజెక్టు పోటీలను డిసెంబరు/జనవరిలో చేపట్టాలి.

**ఎఫ్ఏ పరీక్షల షెడ్యూల్ ఇదే : -**

ఎఫ్ఏ-1 : జులై 31 నాటికి పూర్తి

ఎఫ్ఏ-2 : సెప్టెంబరు 21 నాటికి

ఎస్ఏ-1 : అక్టోబరు 1 నుంచి 9 వరకు

ఎఫ్ఏ-3 : డిసెంబరు 10 నాటికి

ఎఫ్ఏ-4 : 2027 జనవరి 27 నాటికి పదో తరగతికి, ఫిబ్రవరి 15వ తేదీ నాటికి మిగిలిన తరగతులకు

ఎస్ఏ-2( 1-9 తరగతులకు) : ఏప్రిల్ 9 నుంచి 19 వరకు

ప్రీ ఫైనల్(10వ తరగతికి) : ఫిబ్రవరి 28 నాటికి పూర్తి

పదో తరగతి వార్షిక పరీక్షలు : 2027 మార్చిలో.

ముఖ్యమైన పండగల సెలవులు ఇవే :

దసరా : అక్టోబరు 10 నుంచి 22 వరకు (13 రోజులు)

క్రిస్మస్ : డిసెంబరు 23 నుంచి 27 వరకు (5 రోజులు)

సంక్రాంతి (మిషనరీ బడులకు మినహా) : జనవరి 13 నుంచి 17 (5 రోజులు).

## బట్టలు గ్యాస్ స్టౌపై మరకలు సులువుగా వదలట్లేదా చిటికెలో మాయం చేసే చిట్కా ఇదిగో



వంట చేసేటప్పుడు, ఇతర పనులు చేసేటప్పుడు వంటగది మురికిగా మారడం షరా మామూలే. ముఖ్యంగా వంటగదిలోని గ్యాస్ స్టవ్ మురికిగా మారడం, బట్టలపై నూనె, ఇతర ఆహార మరకలు కనిపించడం సర్వసాధారణం. అయితే వీటిని డిటర్జెంట్‌తో ఎంత రుద్దినా ఒక్కోసారి మరకలు ఓ పట్టాన వదలవు. దీంతో గృహిణులు ప్రతిసారి.. మీరు ఎంత శుభ్రంగా ఉంచినా, వంట చేసేటప్పుడు, ఇతర పనులు చేసేటప్పుడు వంటగది మురికిగా మారడం షరా మామూలే. ముఖ్యంగా వంటగదిలోని గ్యాస్ స్టవ్ మురికిగా మారడం, బట్టలపై నూనె, ఇతర ఆహార మరకలు కనిపించడం సర్వసాధారణం. అయితే వీటిని డిటర్జెంట్‌తో ఎంత రుద్దినా ఒక్కోసారి మరకలు ఓ పట్టాన వదలవు. దీంతో గృహిణులు ప్రతిసారి వంట చేసిన తర్వాత గ్యాస్ స్టవ్‌పై పేరుగు పోయిన మురికి ఎంత శుభ్రం చేసినా వదలడం లేదని తెగ హైరానా పడిపోతుంటారు. అయితే ఈ కింది చిట్కాలను అనుసరించడం ద్వారా మరకలను సులభంగా తొలగించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఎలాగంటే..

### బట్టలపై మరకలు,గ్యాస్ స్టవ్ మురికిని తొలగించడానికి ఉపయోగపడే చిట్కాలు ఇవే..

జీన్స్ నుంచి మరకలు, గ్యాస్ స్టవ్‌ల నుంచి మురికి, ఇస్త్రీ బోర్డుల నుంచి మరకలను సులభంగా ఎలా తొలగించాలో చిట్కాలను అందించే ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోలో మరకలు వదిలించే సింపుల్ చిట్కాలు చూసేయండి.

### ఏపీ పీజీసెట్ 2025 దరఖాస్తు గడువు పెరిగిందోచ్.. ఎప్పటి వరకంటే?

జీన్స్ మీద మరకలు ఉంటే, వాటిని స్క్రబ్ చేయడానికి డిటర్జెంట్ ఉపయోగించే బదులు, మరకలు ఉన్న ప్రదేశంలో కొద్దిగా బేకింగ్ సోడాను అప్లై చేసి, పైన సాదా కాగితాన్ని ఉంచి, ఇస్త్రీ బోర్డుతో కొద్దిగా వేడి చేయడం ద్వారా మరకను సులభంగా తొలగించవచ్చు. గ్యాస్ స్టవ్ మీద గ్రీజు లేదా ఇతర మురికి ఉంటే, దానిపై సబ్బు నీరు పోసి, స్క్రబ్బర్ తో సున్నితంగా రుద్దడం ద్వారా మురికిని తొలగించవచ్చు. ఇస్త్రీ చేసేటప్పుడు ఫాబ్రిక్ రంగు ఇస్త్రీ బోర్డుకు అంటుకుంటే, ఇస్త్రీ బోర్డును కొద్దిగా వేడి చేసి, మరకపై ఆస్ప్రిన్ టాబ్లెట్‌ను రుద్దడం ద్వారా మరకను సులభంగా తొలగించవచ్చు. ఈ చిట్కాలను అనుసరించడం ద్వారా మరకలు, ధూళిని సులభంగా తొలగించవచ్చు.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

## తల్లికి ప్రేమను చాటే అద్భుత బహుమతులు మదర్స్ డేకుబెస్ట్ గిఫ్ట్ ఐడియాలు ఇవే



ఈ ప్రపంచంలో తల్లి ప్రేమకు మించింది మనిషికి ఏదీ లేదు. ఏ తల్లి అయినా తన బిడ్డ భవిష్యత్ బాగా ఉండాలని కోరుకుంటుంది. ఈ నేపథ్యంలో మరో రెండు రోజుల్లో మదర్స్ డే జరగనుంది. ఈ మదర్స్ డే రోజున తమ తల్లులకు మరుపురాని బహుమతులు ఇవ్వాలని చాలా మంది అనుకుంటారు. ఈ నేపథ్యంలో మదర్స్ డే రోజు తల్లులకు గిఫ్ట్ ఇవ్వడానికి బెస్ట్ గిఫ్ట్ ఐడియాల గురించి ఓ సారి తెలుసుకుందాం. అమెరికా, భారతదేశం, కెనడా, యూరప్‌లోని ఎక్కువ భాగంతో సహా అనేక దేశాల్లో మే 11, 2025 ఆదివారం నాడు మదర్స్ డే జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం మే నెలలో రెండో ఆదివారం నాడు మదర్స్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈ రోజును పురస్కరించుకుని పిల్లలకు తమ తల్లులకు మంచి బహుమతులు ఇస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు బడ్జెట్ ఫ్రెండ్లీ బహుమతులతోనే అమ్మను సంతోష పెట్టే బహుమతుల కోసం ఎక్కువగా ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ది బెస్ట్ 5 గిఫ్ట్ ఐడియాలపై ఓ లుక్కేద్దాం.

### డిజిటల్ ఫోటో ఫ్రేమ్

మనకు తల్లితో ఉన్న అనుబంధాన్ని ఇప్పటికే చాలా వరకు ఫొటోల్లో నిక్షిప్తం చేసుకుంటూ ఉంటాం. ఈ అన్ని ఫొటోలను కలిపి డిజిటల్ ఫ్రేమ్‌గా లేదా షేర్డ్ ఆన్‌లైన్ ఆల్బమ్‌గా తయారు చేయండి. భౌతిక ఫోటోల మాదిరిగా కాకుండా ఈ ఆన్‌లైన్ ఆల్బమ్ ఆమెతో గడిపిన సంతోష సమయాన్ని గుర్తు చేస్తూంటుంది.

### పూలుజి

మీరు మీ తల్లికి దూరంగా ఉంటే ఆమె ఉండే ప్రాంతానికి సమీపంలోని పూల వ్యాపారులు లేదా ఆన్‌లైన్ సేవల ద్వారా అదే రోజు డెలివరీ అయ్యేలా ఆమెకు ఇష్టమైన పూలతో బొకే పంపితే సర్ప్రైజింగ్ గిఫ్ట్‌లా ఉంటుంది. ఇండోర్ ప్లాంట్ లేదా ఆమెకు ఇష్టమైన రంగు పూలను ఇవ్వడం ద్వారా సంతోషపెట్టవచ్చు.

### మొబైల్ ఛార్జింగ్‌కి ఎంత విద్యుత్ ఖర్చు అవుతుందో మీకు తెలుసా..?

**ఈ-కార్ట్ గిఫ్ట్**

ఆమెకు ఇష్టమైన వస్తువులను అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి సైట్స్‌లో ఆర్డర్ చేసి వాటితో పాటు ఈ-గిఫ్ట్ కార్డుతో ఆమె శుభాకాంక్షలు తెలపవచ్చు. లేదా ఆమె ఇష్టమైన భోజన డెలివరీ లేదా దుస్తుల యాప్ కోసం వోచర్‌లను వెంటనే ఈ-మెయిల్ చేయడం ద్వారా ఆమెకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేసుకునేలా చేయవచ్చు.

**వీడియో మెసేజ్**

మీ తల్లి మీకు ఎంత స్పెషల్? ఆవిడంటే మీకు ఎంత ఇష్టం అనే విషయాలను చెబుతూ ఓ లెటర్ రాసి ఆమెకు ఇవ్వడంతో పాటు వీడియో సందేశాన్ని ఆమెకు చూపండి. ఎందుకుంటే గిఫ్ట్ షాప్స్‌లో దొరికే లెటర్స్ కంటే స్వ దస్తూరితో రాసిన లెటర్‌ను ఆమెకు అపూరమైనదిగా ఉంటుంది.

**తల్లితో సమయం గడపడం**

మదర్స్ డే రోజు మొత్తం మీ సమయాన్ని మొత్తం ఆమెకే కేటాయించండి. అది ఆమెకు మరుపురాని బహుమతిగా ఉంటుంది. ఆమెతో కలిసి సినిమా చూడటం, వాకింగ్‌కు వెళ్లడం లేదా టీ లేదా కాఫీ తాగుతూ సమయం గడపాలి. ఆమెను పని చేయనివ్వకుండా ఆ రోజు పని మొత్తం మీరే చేయడానికి ప్రయత్నించడం ఉత్తమం.

## కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నారా

**ఈ చిట్కాలు పాటిస్తే మేలంటున్న నిపుణులు!**

**వంటింటి పదార్థాలతో "కొలెస్ట్రాల్" నియంత్రణ**

**గుండె ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయట**

రక్తనాళాల్లో పూడికల్ని పోగేసి, చివరికి గుండెపోటు, స్ట్రోక్‌ను తెచ్చిపెట్టే కొలెస్ట్రాల్ అంటే అందరికీ భయమే. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడానికి మన ఆహారపు అలవాట్లుతో పాటు జీవనశైలి, ఒత్తిడి, వ్యాయామం లేకపోవడం వంటివి కూడా కొలెస్ట్రాల్ పెరగడానికి దారితీస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉండటానికి కొన్ని చిట్కాలు సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!


**ధనియాలు :** ధనియాలను వంటల్లోనే కాకుండా వైద్యంలో కూడా విస్తృతంగా ఉపయోగిస్తారు. ధనియాల నీరు లేదా వాటి సారం, శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. ధనియాలలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయంటున్నారు నిపుణులు. ఇవి శరీరంలోని కొవ్వును కరిగించడానికి, గుండెను రక్షించడానికి తోడ్పడతాయని చెబుతున్నారు. వీటిని వంటల్లో లేదా కూరల్లో వాడుకోవడమే కాకుండా, ఉదయాన్నే ధనియాల నీటిని తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ సులభమైన ఇంటి చిట్కా కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడానికి సహాయపడుతుందని పేర్కొంటున్నారు.

**అవిసె గింజలు :** గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పోషకాలు అవిసె గింజలలో పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు.. ముఖ్యంగా ఆల్ఫా-లినోలెనిక్ ఆమ్లం (ూూూ) రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ (ూూూ) స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయని అంటున్నారు. అందువల్ల వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా గుండె గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుందని వెల్లడిస్తున్నారు.కరిగే పీచు పదార్థం పేగులలో కొలెస్ట్రాల్ శోషణను తగ్గిస్తుందంటున్నారు నిపుణులు. అలాగే ూూూ వాపును తగ్గించి రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. పొడి చేసిన అవిసె గింజలు లేదా అవిసె నూనె వాడటం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని పలు పరిశోధనల్లో తేలింది. ఈ క్రమంలో రోజువారీ ఆహారంలో స్మూతీలు, తృణధాన్యాలు లేదా బేక్ చేసిన పదార్థాలలో అవిసె గింజలను చేర్చుకోవాలని సూచిస్తున్నారు.

**ద్రాక్ష గింజల సారం :** ద్రాక్ష గింజల సారంలో 'పాలీఫెనాల్స్' అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రక్తనాళాలను సంరక్షించడమే కాకుండా గుండెకు చేదోడుగా నిలుస్తాయంటున్నారు. ద్రాక్ష గింజల సారం మొత్తం కొలెస్ట్రాల్‌ను, ూూూ ను తగ్గించగలదని చీఫ్‌ఆశీఖ్రీ రాఆఎతీఖతీఎ శీట వీవనఆఎఆఅవ అధ్యయనం పేర్కొంది. ఆపిల్స్, ద్రాక్ష, స్ట్రాబెర్రీలు, సిట్రస్ పండ్లు పండ్లలో పెక్టిన్ పుష్కలంగా ఉంటుంది, ఇది ూూూ తగ్గించే ఒక రకమైన కరిగే ఫైబర్ అని ఝతీఝతీస ఎఝశ్రీష్ట్ర ూబఎశ్రీఅంష్ట్రఆఅస్త్ర అధ్యయనం పేర్కొంది.అంతేకాకుండా, ఇది రక్తనాళాలను మరింత దృఢంగా మారుస్తుందంటున్నారు నిపుణులు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ శక్తి కొలెస్ట్రాల్ ఆక్సీకరణను తగ్గించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. దీనివల్ల ధమనులు దెబ్బతినకుండా ఉంటాయని పేర్కొంటున్నారు. ద్రాక్ష గింజల సారానికి సంబంధించిన సప్లిమెంట్లను తీసుకునే వారిలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడమే కాకుండా, గుండె ఆరోగ్య సూచికలు మెరుగుపడినట్లు అధ్యయనాలు చెబుతున్నాయి.

**గ్రీన్ టీ :** గ్రీన్ టీలో 'కాటెచిన్స్' (ఝవఎష్ట్రఆఅం) అనే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి ూూూను, మొత్తం కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గిస్తాయంటున్నారు. క్రమం తప్పకుండా గ్రీన్ టీ తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు మెరుగుపడతాయని, గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా, ప్రతిరోజూ చక్కెర కలపని కొన్ని కప్పుల గ్రీన్ టీ తాగడం వల్ల కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుందట.

**దాల్చిన చెక్క :** దాల్చిన చెక్క అనేది ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఉపయోగించే ఒక సుగంధ ద్రవ్యం. దీని సువాసనతోపాటు, దాల్చిన చెక్క కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. ఇది మొత్తం కొలెస్ట్రాల్, ూూూ,



ట్రైగ్లిజరైడ్లను తగ్గించడంలో తోడ్పడుతుందంటున్నారు నిపుణులు. ఇతర ఆహార పదార్థాలతో కలిపి తీసుకున్నప్పుడు, దాల్చిన చెక్క ూూూ స్థాయిలను మెరుగుపరచడానికి కూడా సహాయపడుతుందంటున్నారు నిపుణులు. దీనికి కారణం దాల్చిన చెక్కలో ఉండే పాలీఫెనాల్స్ కారణమట. ఇవి యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేసి గుండె జబ్బులకు దారితీసే వాపు, కణాల నష్టాన్ని అరికట్టడంలో సహాయపడతాయని చెబుతున్నారు. అయితే, ఏదైనా ఆరోగ్య మార్పుల కోసం దాల్చిన చెక్కను ఆహారంలో చేర్చుకునే ముందు డాక్టర్‌ని సంప్రదించడం మంచిదంటున్నారు.


**పసుపు :** పసుపు ప్రతిరోజూ పసుపు లేదా కర్కుమిన్ తీసుకోవడం వల్ల మొత్తం కొలెస్ట్రాల్, ూూూ తగ్గుతాయని చీఫ్‌ఆశీఖ్రీ రాఆఎతీఖతీఎ శీట వీవనఆఎఆఅవ అధ్యయనం పేర్కొంది. పసుపును రోజువారీ ఆహారంలో చేర్చుకోవచ్చు లేదా పాలు, టీ వంటి వాటిలో కలిపి తీసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే, పసుపు సప్లిమెంట్లను మాత్రం కేవలం డాక్టర్ల పర్యవేక్షణలోనే తీసుకోవాలని సూచిస్తున్నారు.

**పచ్చి వెల్లుల్లి :** ప్రతిరోజూ వెల్లుల్లి తీసుకోవడం వల్ల మొత్తం కొలెస్ట్రాల్, ూూూ తగ్గుతుందని చీఫ్‌ఆశీఖ్రీ రాఆఎతీఖతీఎ శీట వీవనఆఎఆఅవ అధ్యయనం పేర్కొంది. ఈ తగ్గుదల గుండె సమస్యలు, స్ట్రోక్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని తెలిపింది. ఈ క్రమంలో కొలెస్ట్రాల్‌ను సమతుల్యంగా ఉంచుకోవడానికి వెల్లుల్లిని ఆహారంగా తీసుకోవడం లేదా సప్లిమెంట్ల రూపంలో వాడటం ఒక సులభమైన మార్గమంటున్నారు నిపుణులు. వెల్లుల్లిని తాలింపుల్లో లేదా పచ్చడి రూపంలో వంటలకు సులభంగా జోడించవచ్చని చెబుతున్నారు. ఒకవేళ మీరు దీనిని పచ్చిగా తినగలిగితే, ఒక వెల్లుల్లి రెబ్బను నలిపి, దానిని తినడానికి ముందు రెండు నిమిషాల పాటు పక్కన పెట్టాలని సూచిస్తున్నారు.

## సింధూరం స్వచ్ఛమైనదో నకిలీదో గుర్తించేదెలా అసలు ఎలా తయారు చేస్తారంటే



కాదేదీ కల్తీకి అనర్హం అన్న సామెతను సార్ధకం చేస్తూ దేశంలో అనేక వస్తువులు, నిత్యవసర వస్తువులు, తినే ఆహారం అన్నింటిలోనూ కల్తీకి తెగబడుతున్నారు కొందరు కేటుగాళ్లు. పాలు, పెరుగు, జున్ను, పండ్లు, కూరగాయలు, ఉప్పు, పప్పు, వంటనూనెలు ఇలా ఒక్కటేమిటీ.. ఈ కలికాలంలో ప్రతిదీ కల్తీమయమే. అరటి, మామిడి, బొప్పాయి వంటి పండ్లు, తియ్యటి చక్కెరలో కెమికల్స్, బెల్లం రంగు, రుచి రావడం కోసం కూడా రసాయనాలు వాడుతున్నారు. చివరకు ఆడవాళ్లు నుదుటన ధరించే సింధూరంలోనూ కల్తీ ఉంటుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మార్కెట్లో నకిలీ సిందూరం దొరుకుతుండటంతో మహిళలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. అసలు, నకిలీ సిందూరాలను ఎలా గుర్తించాలో తెలుసుకుందాం. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి.ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది. పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళు ౢ చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే. ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది. పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళ్ళు చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే.ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు. ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు.అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది. అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది.సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది. నెత్తిన చిటికెడు సిందూరం కూడా అనారోగ్యాలకు దారితీయవచ్చు. సిందూర తయారీలో వాడే కెమికల్స్ జుట్టు రాలడానికి కారణం కావచ్చు. సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది. నెత్తిన చిటికెడు సిందూరం కూడా అనారోగ్యాలకు దారితీయవచ్చు. సిందూర తయారీలో వాడే కెమికల్స్ జుట్టు రాలడానికి కారణం కావచ్చు.



## ఉదయం నిద్రలేవగానే గ్లాసుడు గోరువెచ్చని నీళ్లు తాగితే మీ లైఫ్‌లో సరికొత్త చాప్టర్ మొదలైనట్లే



చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగాలని పదేపదే చెబుతుంటారు. నిజంగా.. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగడం ఓ మంచి అలవాటు. అందుకే చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఈ విషయాన్ని పదేపదే చెబుతుంటారు. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? అవును. ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మన ఆరోగ్యంలో అనేక మార్పులు వస్తాయట. ఆయుర్వేదం నుంచి సైన్స్ వరకు ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు త్రాగడం ప్రయోజనకరమని చెబుతుంది. కాబట్టి ఉదయం నిద్రలేచిన తర్వాత గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరంపై ఎలాంటి ప్రభావాలు ఉంటాయో ఇక్కడ తెలుసుకుందాం..

### ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..

**జీర్ణవ్యవస్థ బాగుంటుంది**

ఉదయం పూట నిద్ర లేచిన వెంటనే గోరువెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగించి కడుపు తేలికగా అనిపించేలా చేస్తుంది. ఇది పేగు కండరాలను కూడా సడలిస్తుంది.

**విషాన్ని తొలగిస్తుంది**

ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరం పూర్తిగా నిర్విషీకరణ చెందుతుంది. ఈ నీరు శరీరం నుంచి విషాన్ని బయటకు పంపి, శరీరాన్ని లోపలి నుంచి శుద్ధి చేసి, చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. కొంతమంది నిమ్మకాయ, తేనె కలిపి తాగుతారు. ఇది నిర్విషీకరణ ప్రక్రియకు మరింత సహాయపడుతుంది.

### ఏపీ పీజీసెట్ 2025 దరఖాస్తు గడువు పెరిగిందోచ్.. ఎప్పటి వరకంటే?

**జీవక్రియను పెంచుతుంది**

మీరు బరువు తగ్గాలనుకుంటే ఉదయం గోరువెచ్చని నీరు తాగడం మంచిది. ఇది శరీర జీవక్రియను పెంచుతుంది. కాబట్టి, కేలరీలు వేగంగా కరుగుతాయి. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుందని వైద్యులు అంటున్నారు. శరీరం చురుగ్గా ఉంటుంది కూడా.

**రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది**

ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. అదనంగా ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇది కండరాలపై ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.

**చర్మ కాంతి పెరుగుతుంది**

ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. శరీరాన్ని లోపలి నుంచి శుభ్రపరిచి మేలు చేస్తుంది. దాని ప్రభావాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. అంతేకాకుండా గోరువెచ్చని నీరు చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. మొటిమలు, ముడతలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. చర్మ సంబంధిత సమస్యలతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.


**గమనిక:**

ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# కొత్త ట్యాక్స్ స్లాబ్స్ ఇవే!

## మీ జీతంపై ఎంత పన్ను పడుతుందో తెలుసుకోండి!

ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉద్యోగులను వేధించే అతిపెద్ద ప్రశ్న.. "పాత పన్ను విధానం బాగుంటుందా లేక కొత్త పన్ను విధానం ఎంచుకోవాలా". 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలక మార్పులు చేసింది. ఈ నేపథ్యంలో, మీ ఆదాయంపై తక్కువ పన్ను పడాలంటే మీరు ఏ మార్గాన్ని ఎంచుకోవాలో నిర్ణయించుకోవడానికి సరైన ఇన్ కమ్ ట్యాక్స్ కాలిక్యులేటర్ అవసరం. ఈ కథనంలో ఆ రెండింటి మధ్య ఉన్న వ్యత్యాసాలను సులభంగా అర్థం చేసుకుందాం.2026 పన్ను నిబంధనల్లో కొత్త మార్పులేంటి?ఏప్రిల్ 1, 2026 నుండి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల ప్రకారం, జీతాలు తీసుకునే ఉద్యోగులకు కొన్ని అదనపు ప్రయోజనాలు లభించాయి.హెచ్ఆర్ఏ : మరిన్ని నగరాల్లో ఇంటి అద్దె భత్యంపై పన్ను మినహాయింపు పరిమితిని పెంచారు.మీల్ కార్డులు: సోడెక్సో వంటి మీల్ కార్డులపై ఇచ్చే పన్ను ప్రయోజనాలు పెరిగాయి.స్టాండర్డ్ డిడక్షన్: కొత్త పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.50,000 నుండి రూ.75,000కు పెంచడం ఒక పెద్ద ఊరట.పాత పన్ను విధానం : పెట్టుబడులే కీలకంమీరు ఎల్ఐసీ , పీపీఎఫ్ , ఈఎల్ఎస్ఎస్ వంటి పథకాల్లో భారీగా పెట్టుబడులు పెడుతుంటే పాత విధానమే మీకు మేలు చేస్తుంది.




ఇందులో సెక్షన్ 80జ కింద రూ.1.5 లక్షల వరకు, అలాగే మెడికల్ ఇన్సూరెన్స్ (80), హోమ్ లోన్ వడ్డీ, హెచ్ఆర్ఏ వంటి అనేక మినహాయింపులు పొందవచ్చు. మీ పెట్టుబడులు , మినహాయింపులు రూ.3 లక్షలు దాటితేనే ఈ విధానం లాభదాయకంగా ఉంటుంది.కొత్త పన్ను విధానం సరళం , తక్కువ రేట్లుఎలాంటి పెట్టుబడులు లేని వారికి, పన్ను ఫైలింగ్ తలనొప్పి వద్దు అనుకునే వారికి కొత్త విధానం బెస్ట్. ఇందులో పన్ను రేట్లు చాలా తక్కువగా ఉంటాయి. కొత్త ట్యాక్స్ స్లాబ్స్ (2026) ప్రకారం..రూ.4 లక్షల వరకు.. పన్ను లేదురూ.4-రూ.8.. 5%రూ.8-రూ.12.. 10%రూ.12-రూ.16రూ..15%రూ.16-రూ.20. 20%రూ.20రూ-రూ.24.. 25%రూ.24 లక్షల పైన.. 30% రిబేట్ ప్రయోజనాల వల్ల రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారు కొత్త విధానంలో అసలు పన్ను కట్టాల్సిన పని లేదు.ఏ జీతానికి ఏది బెస్ట్రూ.15 లక్షల ఆదాయం: సాధారణంగా కొత్త విధానంలోనే పన్ను తక్కువ పడుతుంది. మీరు రూ.3 లక్షల పైన డిడక్షన్స్ చూపిస్తేనే పాతది మేలు.రూ.30 లక్షల ఆదాయం: ఇక్కడ మీ సేవింగ్స్ అలవాట్లపై ఆధారపడి ఉంటుంది. పాత విధానంలో గరిష్ట మినహాయింపులు పొందితే పన్ను ఆదా చేయవచ్చు, లేదంటే కొత్తదే సులభం.రూ.50 లక్షల పైన: అధిక ఆదాయం ఉన్నవారికి కొత్త విధానంలో సర్‌చార్జ్ తక్కువగా ఉండటం ఒక అడ్వాంటేజ్.చివరగా చెప్పాలంటే అందరికీ ఒకే విధానం సరిపోదు. మీ దగ్గర హోమ్ లోన్ ఉండి, ఇన్సూరెన్స్ , ఇతర సేవింగ్స్ ఎక్కువగా ఉంటే పాత విధానం వైపు మొగ్గు చూపండి. ఏ టెన్షన్ లేకుండా ఎక్కువ జీతం చేతికి రావాలి అనుకుంటే కొత్త విధానం ఎంచుకోండి. పన్ను ఫైల్ చేసే ముందు ఖచ్చితంగా ఆన్‌లైన్ ఇన్ కమ్ ట్యాక్స్ కాలిక్యులేటర్ ఉపయోగించి రెండు పద్ధతుల్లో పన్నును లెక్కించుకుని, మీకు ఏది తక్కువగా ఉంటే దాన్నే ఫైనల్ చేయండి. సరైన ప్లానింగ్ ఉంటేనే మీ కష్టార్జితాన్ని పన్ను రూపంలో వృథా కాకుండా కాపాడుకోగలరు.

# ఒరాకిల్‌లో ఉద్యోగం పోయింది కానీ దర్జాగా బతుకుతున్నాడు!

## ఈ టెక్కీ ప్లానింగ్ మామూలుగా లేదుగా!

సాఫ్ట్‌వేర్ రంగంలో లక్షల్లో జీతాలు ఉన్నా ఎప్పుడు ఏ ఉద్యోగం ఊడుతుందో తెలియని పరిస్థితి. ఇటీవల అమెజాన్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలే వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించాయి. తాజాగా ప్రపంచ ప్రఖ్యాత టెక్ సంస్థ ఒరాకిల్ దాదాపు 30,000 మందిని ఇంటికి పంపించేసింది. ఇందులో మన భారతీయులే 12,000 మంది ఉండటం గమనార్హం. తెల్లవారుజామున 6 గంటలకు మెయిల్ చూస్తే.. "ఈరోజే మీకు ఆఖరి రోజు" అని ఉండటం ఎవరికైనా గుండె ఆగినంత పనే. కానీ, బెంగళూరు లో పనిచేసే ఒక ఒరాకిల్ ఉద్యోగి మాత్రం ఈ విషాదాన్ని ఎంతో ధైర్యంగా ఎదుర్కొన్నాడు. అతని కథ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.భయం లేదు.. బాధ లేదు.. అంతా ప్లానింగ్!నాయక్ సత్య అనే వ్యక్తి తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో తన స్నేహితుడి కథను పంచుకున్నారు. అతని స్నేహితుడు బెంగళూరులో ఒరాకిల్ సంస్థలో పనిచేసేవాడు. లేఆఫ్స్‌లో భాగంగా అతనికి కూడా పింక్ స్లిప్ అందింది. సాధారణంగా ఇలాంటి సమయంలో ఎవరైనా డిప్రెషన్‌లోకి వెళ్తారు లేదా సోషల్ మీడియాలో తమ బాధను వెళ్లగక్కుతారు. కానీ, ఇతను మాత్రం ప్రశాంతంగా తన సామాన్లు సర్దుకుని సొంతూరు భువనేశ్వర్‌కు బయలుదేరాడు. దానికి కారణం అతను ముందుగానే చేసుకున్న పక్కా ఫైనాన్షియల్ ప్లానింగ్.ఫిక్స్‌డ్ డిపాజిట్లే అండగా నిలిచాయిచాలామంది ఐటీ ఉద్యోగులు ఇన్ ఫ్లుయెన్సర్ల మాటలు విని స్టాక్ మార్కెట్లు, ఎస్ఐపీ ల వెంట పడుతుంటారు. కానీ, ఇతను మాత్రం పాత కాలపు పద్ధతిలో ఫిక్స్‌డ్ డిపాజిట్లనే నమ్ముకున్నాడు. తన తల్లిదండ్రులు, భార్య, బిడ్డ పేర్ల మీద తలా రూ. 15 లక్షలు ఎఫ్‌డీ చేశాడు. తన సొంత పేరు మీద మరో రూ. 30 లక్షలు డిపాజిట్ చేశాడు. ఈ మొత్తానికి వడ్డీ రూపంలోనే అతనికి నెలకు రూ. 45,000 వస్తోంది. అంటే ఉద్యోగం లేకపోయినా ఇల్లు గడవడానికి అతనికి ఎలాంటి ఇబ్బందీ లేదు. ఉచ్చులో పడలేదుబెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం రాగానే చాలామంది చేసే తప్పు.. హోమ్ లోన్ తీసుకుని కోట్లు పెట్టి ఇల్లు కొనడం. కానీ, ఇతను ఆ పని చేయలేదు. బెంగళూరు లో అనవసరంగా అప్పులు చేసి ఆస్తులు కొనకపోవడం వల్ల అతనికి ఇప్పుడు ఈఎంఐలు కట్టాల్సిన టెన్షన్ లేదు. ప్రస్తుతం తన సొంత ఊరిలో ఖాళీగా ఉండకుండా అతనే కారు నడుపుతూ ఊబర్ డ్రైవర్‌గా మారాడు. డ్రైవింగ్




ద్వారా వచ్చే ఆదాయం, బ్యాంకు వడ్డీలు కలిపి అతను ఇప్పుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఉన్నప్పటి కంటే ఎక్కువ ప్రశాంతంగా ఉన్నాడు.మనం నేర్చుకోవాల్సిన పాఠం ఏంటిప్రైవేట్ కంపెనీల్లో చేతి నిండా జీతం వస్తున్నప్పుడు విచ్చలవిడిగా ఖర్చు చేయకుండా, భవిష్యత్తు కోసం కొంత మొత్తాన్ని పొదుపు చేయాలి. ముఖ్యంగా స్థిరమైన ఆదాయం ఇచ్చే పథకాల్లో పెట్టుబడి పెట్టడం వల్ల ఇలాంటి కష్టకాలంలో ఎవరిపైనా ఆధారపడకుండా ఉండొచ్చు. క్రమశిక్షణతో కూడిన పెట్టుబడి, అనవసరమైన అప్పులు చేయకపోవడమే ఈ ఐటీ ఉద్యోగి నేర్పిన గొప్ప పాఠం.మొత్తంగా చెప్పాలంటే, ఉద్యోగం అనేది జీవితంలో ఒక భాగం మాత్రమే. అదే జీవితం కాదు. బెంగళూరు లోని ఈ ఐటీ ఉద్యోగి లాగా మనం కూడా ఆర్థికంగా బలంగా ఉంటే.. ఎలాంటి సవాళ్లనైనా నవ్వుతూ ఎదుర్కోవచ్చు. మీరు ఎంత సంపాదిస్తున్నారు అన్నది కాదు, ఎంత పొదుపు చేస్తున్నారు అన్నదే మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

# 45 లీటర్ల ట్యాంక్‌కు 52 లీటర్ల పెట్రోల్ బిల్లు


## పెట్రోల్ బంక్ స్కామ్‌తో షాకైన యజమాని

అసలు నిజం ఏమిటంటే.. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగిన ఈ సంఘటన వినియోగదారుల హక్కులకు సంబంధించిన ఒక తీవ్రమైన మోసాన్ని వెలుగులోకి తెచ్చింది. వాహన తయారీ సంస్థ అధికారికంగా ధృవీకరించిన 45 లీటర్ల గరిష్ట సామర్థ్యం ఉన్న సరికొత్త వోక్స్‌వ్యాగన్ వర్టస్ కారులో ఏకంగా 52 లీటర్ల ఇంధనం పట్టిందని బిల్లు ఇవ్వడం భౌతిక నియమాలకు పూర్తిగా విరుద్ధం. కారు యజమాని చరణ్ సింగ్ ఈ అసాధ్యమైన రీడింగ్‌ను గమనించి వెంటనే స్పందించడం, కంపెనీ ప్రతినిధిని పిలిపించి సాంకేతిక ఆధారాలతో నిలదీయడం ఈ కేసులో కీలకమైన మలుపుగా మారింది. పెట్రోల్ పంప్ సిబ్బంది ఇంధనాన్ని రెండు విడతలుగా నింపే ప్రక్రియను ఎంచుకోవడం వెనుక డిస్పెన్సింగ్ మిషన్ సాఫ్ట్‌వేర్‌ను లేదా రీడింగ్‌ను తారుమారు చేసే (చిప్ ట్యాంపరింగ్) వ్యూహం దాగి ఉండే అవకాశం ఉంది. స్థానిక తూనికలు, కొలతల అధికారుల కుమ్మక్కుతోనే ఈ తరహా వ్యవస్థీకృత దోపిడీ సాగుతోందని బాధితుడు చేసిన ఆరోపణ తీవ్రమైనది, అందుకే జిల్లా యంత్రాంగం రంగంలోకి దిగి తక్షణ విచారణకు ఆదేశించింది. ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండటానికి వాహనదారులు ఎల్లప్పుడూ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. పెట్రోల్ బంక్‌కు వెళ్లినప్పుడు కేవలం మీటర్ '0' (జీరో) దగ్గర ప్రారంభమైందా లేదా అనేది మాత్రమే కాకుండా, ఇంధనం లీటరు ధర మరియు డెన్సిటీ రీడింగ్‌లు కూడా సరిగ్గా ఉన్నాయో లేదో గమనించాలి. ఇంధనాన్ని రెండు విడతలుగా నింపుతామని అటెండెంట్లు చెబితే దానికి అస్సలు అంగీకరించకూడదు. ఒకవేళ మధ్యలో ప్రక్రియ ఆగిపోతే, మీటరును మళ్లీ మొదటి నుండి అంటే సున్నా నుంచే ప్రారంభించమని పట్టుబట్టాలి. పొట్టి కారే కానీ చాలా గట్టిదండి బాబూ.. లైట్ తీసుకున్న వాళ్లే ఇప్పుడు ఎగబడి కొంటున్నారు అలాగే, సాధారణంగా మోసపూరిత సాఫ్ట్‌వేర్ సెట్టింగులు రూ.500, రూ. 1000, రూ. 2000 వంటి రౌండ్ ఫిగర్ మొత్తాలకు అనుగుణంగా ట్యాంపర్ అయ్యే అవకాశం ఎక్కువ కాబట్టి, ఎల్లప్పుడూ రూ.510, రూ.1030 వంటి భిన్నమైన మొత్తాలకు లేదా లీటర్ల లెక్కన ఇంధనాన్ని నింపడం సురక్షితం.



ఒకవేళ ఇంధన పరిమాణంపై ఏదైనా బలమైన అనుమానైతే వస్తే, ప్రతి పెట్రోల్ బంక్‌లోనూ అందుబాటులో ఉండే ప్రభుత్వ గుర్తింపు పొందిన 5-లీటర్ల కోనికల్ జార్ (కొల పాత్ర) ద్వారా ఇంధనాన్ని కొలిపించి తనిఖీ చేసే చట్టపరమైన హక్కు వినియోగదారునికి ఉంది. చరణ్ సింగ్ లాగా ధైర్యంగా ప్రశ్నించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడే ఇలాంటి లీటర్ల దోపిడీకి అడ్డుకట్ట పడుతుంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# పాకిస్తాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలి



## రాజనాథ్ సింగ్ మాస్ వార్నింగ్..ఎందుకంటే..

భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్థాన్‌కు అత్యంత కఠినమైన హెచ్చరిక జారీ చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. పాకిస్థాన్ గనుక పశ్చిమ బెంగాల్ వైపు కన్నెత్తి చూసినా లేదా భారతదేశ ప్రాదేశిక సమగ్రతకు భంగం కలిగించాలని ప్రయత్నించినా, ఆ దేశం మరిన్ని ముక్కలుగా విడిపోయే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్ విడిపోయి బంగ్లాదేశ్ ఏర్పడిన చారిత్రక ఉదాహరణను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాజ్‌నాథ్ సింగ్ తన ప్రసంగంలో ప్రధానంగా పాకిస్థాన్ ఉగ్రవాద విధానాలను తప్పుబట్టారు. భారతదేశం ఎప్పుడూ పొరుగు దేశాలతో శాంతిని కోరుకుంటుందని, అయితే మన దేశ భద్రతకు ముప్పు వాటిల్లితే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. గతంలో పాకిస్థాన్ ఒకసారి విభజనకు గురైంది, ఒకవేళ వారు తమ పద్ధతి మార్చుకోకుండా బెంగాల్‌ను లేదా భారతదేశంలోని ఇతర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంటే.. వారు మళ్లీ అంతర్గత విభజనలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇది కేవలం మాటలు మాత్రమే కాదని, భారత సైన్యం ఎలాంటి సవాలునైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందనే సంకేతాన్ని ఆయన పంపారు. ఈ సందర్భంగా ఆయన పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా విమర్శలు గుప్పించారు. సరిహద్దు రాష్ట్రమైన బెంగాల్‌లో చొరబాట్లు, జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదని ఆయన ఆరోపించారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశ సరిహద్దులను పటిష్టం చేసిందని, ఉగ్రవాదాన్ని ఏ రూపంలోనైనా అణచివేయడానికి కట్టుబడి ఉందని రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ గురించి కూడా ఆయన ప్రస్తావిస్తూ.. అది ఎప్పటికీ భారతదేశంలో అంతర్భాగమేనని, అక్కడి ప్రజలే త్వరలో భారత్‌లో చేరాలని కోరుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.ఇరాన్ యుద్ధం వేళ పాకిస్తాన్ కవ్వింపు చర్యలు.. ఇండియా మీద దాడులు చేస్తామంటూ సంచలన వ్యాఖ్యలు..ఇరాన్ యుద్ధం వేళ పాకిస్తాన్ కవ్వింపు చర్యలు.. ఇండియా మీద దాడులు చేస్తామంటూ సంచలన వ్యాఖ్యలు..ముర్షిదాబాద్ వంటి సరిహద్దు జిల్లాల్లో చొరబాటుదారుల సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల స్థానిక జనాభా సమతుల్యత దెబ్బతింటోందని రాజ్‌నాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశ ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ఇప్పుడు శక్తివంతమైన దేశంగా ఎదిగిందని, ప్రపంచ దేశాలన్నీ మన వైపు చూస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఏ దేశమైనా మనల్ని రెచ్చగొట్టాలని చూస్తే, వారికి తగిన సమాధానం చెప్పే శక్తి మన సైన్యానికి ఉందని ఆయన స్పష్టం చేశారు. తన భూభాగం నుండి సాగుతున్న ఉగ్రవాదాన్ని అరికట్టకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. భారత సరిహద్దుల రక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ప్రతి అంగుళం భూమిని కాపాడుకుంటామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రసంగం ద్వారా ఆయన అటు అంతర్జాతీయంగా పాకిస్థాన్‌కు ఘాటైన హెచ్చరికను పంపడంతో పాటు, ఇటు దేశీయంగా జాతీయ భద్రత అంశంపై బీజేపీ పట్టును మరోసారి చాటిచెప్పారు. బెంగాల్ ప్రజలు దేశ రక్షణలో కీలక పాత్ర పోషించాలని, దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూసే శక్తులకు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

# అద్దె ఎంత పెరిగినా అక్కడే ఉంటాం!

## ఫ్రెండ్స్ కోసం లక్షలు వదులుకుంటున్న బెంగళూరు కపుల్!

సాధారణంగా ఎక్కడైనా అద్దె భారీగా పెరిగితే వెంటనే మరో తక్కువ రేటు ఉన్న ఇంటి కోసం వెతుకుతాం. కానీ బెంగళూరు లో మాత్రం సీన్ రివర్స్ అవుతోంది. అద్దె 30 శాతం పెరిగినా సరే, పాత ఇంటిని లేదా పాత అపార్ట్‌మెంట్‌ను వదిలి వెళ్లడానికి చాలా మంది ఇష్టపడటం లేదు. తాజాగా ఒక ఐటీ జంట తీసుకున్న నిర్ణయం ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. డబ్బు కంటే సోషల్ లైఫ్, స్నేహాలే ముఖ్యమని వారు నిరూపిస్తున్నారు.అసలు ఏం జరిగిందిబెంగళూరులో నివసించే ఒక ఐటీ దంపతులు గతంలో నెలకు రూ. 57,000 అద్దె చెల్లించేవారు. అయితే ఇటీవల అదే గేటెడ్ కమ్యూనిటీలో అద్దెలు పెరగడంతో, వారు ఉంటున్న ఫ్లాట్ యజమాని అద్దె పెంచాడు. దాంతో వారు అదే సొసైటీలో మరో ఫ్లాట్‌ను వెతుక్కున్నారు. కానీ ఆ కొత్త ఫ్లాట్ అద్దె ఏకంగా రూ. 75,000! అంటే పాత అద్దె కంటే దాదాపు 30 శాతం ఎక్కువ. కేవలం తమ స్నేహితులకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఆ జంట అంత భారీ మొత్తాన్ని చెల్లించడానికి సిద్ధపడ్డారు.ఫ్రెండ్స్ అంటే



ఫ్యామిలీతో సమానంఈ నిర్ణయం వెనుక బలమైన ఎమోషనల్ కారణాలు ఉన్నాయని వారు చెబుతున్నారు. "మేము ఇక్కడ చాలా కాలంగా ఉంటున్నాం. ఇక్కడ ఉన్న వారంతా మాకు ఫ్యామిలీ మెంబర్స్ లాంటి వారు. మా పిల్లలకు ఇక్కడే మంచి స్నేహితులు ఉన్నారు. అత్యవసర సమయంలో లేదా మా పిల్లలను ఎవరి దగ్గరైనా వదిలి వెళ్లాల్సి వస్తే, వీరు మాకు కొండంత అండగా ఉంటారు" అని ఆ దంపతులు అభిప్రాయపడ్డారు. కొత్త చోటుకి వెళ్తే ఇలాంటి సపోర్ట్ సిస్టమ్ దొరకడం కష్టమని వారు భావిస్తున్నారు.మనీ వర్సెస్ మెంటల్ పీస్సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ రెడ్డిట్ లో ఈ విషయంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కొందరు ఇది ఆర్థికంగా తెలివైన నిర్ణయం కాదని అంటుంటే, మరికొందరు మాత్రం దీన్ని సమర్థిస్తున్నారు. "ఒక స్టేజ్ దాటిన తర్వాత కేవలం డబ్బు గురించి ఆలోచించడం మానేసి మనశ్శాంతికి ప్రాధాన్యత ఇస్తాం" అని ఒక నెటిజన్ కామెంట్ చేశారు. ముఖ్యంగా భార్యాభర్తలిద్దరూ ఉద్యోగస్తులైతే, తమ పిల్లల భద్రత కోసం ఇలాంటి తెలిసిన పరిసరాల్లో ఉండటమే మేలని ఎక్కువ మంది భావిస్తున్నారు.రెంట్ వర్సెస్ ఈఎంఐ ఆర్థిక కోణంలో చూసినా ఇది అంత నష్టదాయకం కాకపోవచ్చని కొందరి వాదన. ప్రస్తుతం బెంగళూరులో రూ. 75,000 అద్దె ఉన్న ఫ్లాట్ కొనాలంటే కనీసం నెలకు రూ. 2 లక్షల ఈఎంఐ కట్టాల్సి ఉంటుంది. దానికంటే అద్దెకు ఉండటమే బెటర్ అని వారు లెక్కలు వేస్తున్నారు. ఒకవేళ ఆ దంపతుల ఆదాయం నెలకు రూ. 8-9 లక్షల వరకు ఉంటే, ఈ 75 వేల అద్దె వారిపై పెద్దగా ప్రభావం చూపదని విశ్లేషకులు చెబుతున్నారు. ఏది ఏమైనా, మారుతున్న కాలంలో నగర జీవుల ప్రాధాన్యతలు మారుతున్నాయనడానికి ఈ బెంగళూరు జంట కథ ఒక ఉదాహరణగా నిలుస్తోంది.

# ఆఫర్ 80 లక్షలు.. చేతికి వచ్చేది 40..లక్షలు..

## మిగతాది ఏమైందో తెలిస్తే నవ్వు ఆపుకోలేరు!

సాధారణంగా ఐఐఎం లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు కోట్లల్లో ప్యాకేజీలు రావడం మనం చూస్తుంటాం. రీసెంట్ గా ఒక ఆఫ్రికన్ కంపెనీ ఐఐఎం కలకత్తా విద్యార్థులకు రూ. 80 లక్షల భారీ వార్షిక వేతనాన్ని ఆఫర్ చేసింది. వినడానికి ఇది ఎంతో గొప్పగా అనిపించినా దాని వెనుక ఉన్న అసలు ట్విస్ట్ తెలిస్తే మాత్రం ఎవరైనా అవాక్కవ్వాల్సిందే. ప్రస్తుతం ఈ స్టోరీ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది.అసలు విషయం ఏంటంటేపాపులర్ పాడ్‌కాస్టర్ కుశాల్ లోధా.. ప్రముఖ ఎంట్రప్రెన్యూర్ అమన్ దత్తర్వాల్‌తో జరిపిన సంభాషణలో ఈ విషయాన్ని బయటపెట్టారు. ఐఐఎం కలకత్తా ప్లేస్‌మెంట్స్ సమయంలో ఒక ఆఫ్రికన్ కంపెనీ రూ. 80 లక్షల సీటీసీ ఆఫర్ చేసింది. అయితే, ఆ 80 లక్షల్లో కేవలం 40 లక్షలు మాత్రమే ఫిక్స్‌డ్ శాలరీ అని, మిగిలిన 40 లక్షలు 'కిడ్నాపింగ్ ఇన్సూరెన్స్' కోసం కేటాయించారని ఆయన చెప్పారు. అంటే ఒకవేళ సదరు ఉద్యోగిని



ఎవరైనా కిడ్నాప్ చేస్తే, ఆ డబ్బును విమోచన క్రయధనం కింద చెల్లించడానికి కంపెనీ ముందే పక్కన పెడుతుందన్నమాట!సీటీసీ వర్సెస్ ఇన్ హ్యాండ్ శాలరీచాలా కంపెనీలు తమ ప్యాకేజీని పేపర్ మీద చాలా ఎక్కువగా చూపిస్తాయి. దీన్నే 'సీటీసీ' లేదా కాస్ట్ టు కంపెనీ అంటారు. కానీ, చేతికి వచ్చే సరికి ఆ మొత్తం సగానికి తగ్గిపోతుంటుంది. ఈ కిడ్నాపింగ్ ఇన్సూరెన్స్ వ్యవహారంపై కుశాల్ లోధా స్పందిస్తూ.. "ఇదొక రకమైన స్కామ్ లాంటిదే. ఆ దేశాల్లో కిడ్నాప్‌లు చాలా కామన్ కాబట్టి కంపెనీలు ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటాయి. కానీ దాన్ని కూడా శాలరీ ప్యాకేజీలో కలపడమే విడ్డూరం" అని పేర్కొన్నారు.నెటిజన్ల ఫన్నీ రియాక్షన్స్ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "అట్లీస్ట్ వాళ్ళ దేశంలో న్యాయవ్యవస్థ బాలేదని నిజాయితీగా ఒప్పుకున్నారు" అని ఒకరు కామెంట్ చేయగా, మరొకరు "మరి కిడ్నాపర్లు 41 లక్షలు డిమాండ్ చేస్తే.. ఆ అదనపు లక్షను వచ్చే ఏడాది శాలరీలో క్లెయిమ్ చేసుకోవచ్చా" అంటూ జోకులు పేలుస్తున్నారు. మరికొందరైతే "మన ఫ్రెండ్స్ తోనే కిడ్నాప్ చేయించుకుని, ఆ 40 లక్షలు కొట్టేయొచ్చు కదా" అంటూ ఫన్నీ సలహాలు ఇస్తున్నారు.టోలారం గ్రూప్ పేరు ప్రముఖంగా వినిపిస్తోందిఈ వింత ఆఫర్ ఇచ్చిన కంపెనీ 'టోలారం గ్రూప్' అయి ఉండొచ్చని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. కేవలం ఐఐఎం మాత్రమే కాకుండా, కొన్ని ఇంజనీరింగ్ కాలేజీల్లో కూడా ఈ కంపెనీ ఇలాంటి వింతైన ప్యాకేజీ స్ట్రక్చర్ ను ఫాలో అవుతుందని నెటిజన్లు చెబుతున్నారు. ఏది ఏమైనా, ఉద్యోగంలో చేరే ముందు కేవలం పెద్ద అంకెలను చూసి మోసపోకుండా, ఇన్ హ్యాండ్ శాలరీ ఎంతో తెలుసుకోవడం చాలా ముఖ్యం అని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# హైదరాబాద్‌లో రూ.64.35 లక్షల డ్రగ్స్ స్వాధీనం




హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుకున్నారు. చిలకలగూడ, ఆదిభట్ల, సనత్ నగర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి, రూ.64.35 లక్షల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించారు.ఈ ఆపరేషన్‌లో డ్రగ్స్‌తో పాటు రూ.50,000 నగదు, ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులు గతంలో ఉద్యోగాలు చేశారని, ఆ తర్వాత టైల్స్ వ్యాపారం నిర్వహించినట్లు చెప్పారు. ఈ వ్యాపారంలో నష్టం రావడంతో ఆ తర్వాత డ్రగ్స్ వ్యాపారంలోకి వచ్చారని చెప్పారు.



# చిరంజీవి-బాబీ మూవీలో కన్నడ బ్యూటీ రచితా రామ్!

మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మెగా158' సినిమా గురించి ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం మొదట మలయాళ బ్యూటీ హనీ రోజ్‌ను అనుకున్నారు. అయితే డేట్స్ సర్దుబాటు కాకపోవడం వల్ల ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుని, అడ్వాన్స్ కూడా వెనక్కి ఇచ్చేసిందని ఇండస్ట్రీ టాక్. ఇప్పుడు ఆ కీలక పాత్ర కోసం కన్నడ స్టార్ హీరోయిన్ రచితా రామ్‌ను మేకర్స్ ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది. గతంలో 'సూపర్ మచ్చి' చిత్రంలో నటించిన రచితకు తెలుగులో ఇది రెండో సినిమా. కూలీ సినిమాతో రచితకు మంచి గుర్తింపు రాగా.. ఈ సినిమా మరింత ప్లస్ కాబోతుందని సమాచారం. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబోలో వస్తున్న ఈ చిత్రంలో చిరు కూతురిగా మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ నటిస్తుండగా, ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ తమిళనాడులోని పొల్లాచ్చి పరిసర ప్రాంతాలలో శరవేగంగా జరుగుతోంది



## త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిందా?..

# నెట్టింట వైరల్‌గా మారిన 'మంగళసూత్రం' ఫొటో!

సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ పెళ్లిపై సోషల్ మీడియాలో మరోసారి ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఆమె మెడలోని ఒక లాకెట్ ఇప్పుడు నెట్టింట తీవ్ర దుమారం రేపుతోంది. ఒక ఫొటోలో త్రిష ధరించిన పెండెంట్‌ను నిశితంగా గమనించిన నెటిజన్లు, అది వంద శాతం కేరళ క్రైస్తవ సంప్రదాయ పద్ధతిలో ఉండే 'మిన్ను' (మంగళసూత్రం) అని వాదిస్తున్నారు. దీంతో ఇంటర్నెట్‌లో ఒక్కసారిగా ఊహాగానాలు ఊపందుకున్నాయి. అసలు త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిపోయిందా? పెళ్లికూతురు ఇక్కడే ఉంది కానీ పెళ్లికొడుకు ఎక్కడ? అంటూ అభిమానులు, నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే, ఇది కేవలం ఏదైనా సినిమా షూటింగ్‌కు సంబంధించిన లుక్ అయ్యుండవచ్చని, లేదా సాధారణ జ్యువెలరీ డిజైన్ అయ్యుండవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో కూడా త్రిష పెళ్లిపై అనేక రూమర్స్ రాగా, ఆమె వాటిని కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి ఈ వైరల్ పిక్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అయితే దీనిపై త్రిష టీమ్ ఇప్పటివరకు స్పందించలేదు.

# షూటింగ్‌లో కో-స్టార్ వేధింపులు..

## 'నాకు ముద్దు పెడుతూనే ఉన్నాడంటూ' బాలీవుడ్ నటి ఆవేదన



బాలీవుడ్, మరాఠీ చిత్ర పరిశ్రమలలో గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రియా బాపట్ తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా షూటింగ్ సమయంలో ఒక పాట చిత్రీకరణలో సహ నటుడు తనకు నచ్చకపోయినా పదే పదే ముద్దు పెట్టుకున్నాడని, ఆ సమయంలో తాను తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని ఆమె వెల్లడించారు. కథా చర్చల సమయం నుంచే తాను ఆ ముద్దు సీన్ అవసరమా అని దర్శకుడిని ప్రశ్నించానని, అయితే షూటింగ్ స్పాట్‌లో మాత్రం సదరు నటుడు స్క్రిప్ట్‌లో లేని విధంగా, ఇంప్రూవైజేషన్ పేరుతో హద్దులు దాటి ప్రవర్తించాడని ప్రియా బాపట్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఏం చేయాలో తోచక, తన గొంతు ఎలా వినిపించాలో తెలియక ఎంతో నిస్సహాయంగా ఉండిపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందికరమైన వాతావరణం కేవలం షూటింగ్‌తోనే ముగిసిపోలేదని, తామిద్దరూ ఒకే హోటల్‌లో బస చేసినప్పుడు, తాను ఎన్నిసార్లు నిరాకరించినా ఆ నటుడు బ్రేక్‌ఫాస్ట్ లేదా డిన్నర్‌కు రమ్మంటూ పదే పదే వేధించాడని ప్రియ తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన తాను ప్రతిరోజూ రాత్రి తన భర్త ఉమేష్ కామత్‌కు ఫోన్ చేసి ఏడ్చేదాన్నని, దాంతో ఆందోళన చెందిన ఆయన వెంటనే ముంబై నుండి భోపాల్ షూటింగ్ స్పాట్‌కు వచ్చి మూడు రోజుల పాటు తనతోనే ఉన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. 'మున్నాభాయ్ వీదీదీ' చిత్రంతో పాటు 'సిటీ ఆఫ్ డ్రీమ్స్' వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రియా బాపట్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి

# 'బిగ్‌బాస్' ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్.. 10వ సీజన్ వచ్చేస్తోంది




'బిగ్‌బాస్' అభిమానులకు గుడ్ న్యూస్. బిగ్‌బాస్ 10వ సీజన్ రాబోతుంది. ఇప్పటికే 9 సీజన్లను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఈ బిగ్ రియాల్టీ షో.. త్వరలోనే 10వ సీజన్‌తో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతోంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఓ స్పెషల్ వీడియోని విడుదల చేశారు నిర్వాహకులు. 10వ సీజన్‌కు కూడా కింగ్ నాగార్జుననే హోస్ట్‌గా వ్యవహరించబోతున్నాడు. 'బిగ్‌బాస్.. ఎన్నో యుద్ధాలు గెలుచుకున్న రాజ్యం మాత్రమే కాదు, ఎంతోమంది హృదయాలు గెలుచుకున్న మహా సామ్రాజ్యం'అంటూ నాగార్జున చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్‌తో స్పెషల్ వీడియో ప్రారంభం అవుతుంది. బిగ్‌బాస్‌పై రూపొందించిన ఓ ప్రత్యేక పాటతో వీడియో ఆద్యంతం అలరించేలా సాగుతుంది. చెదరని ప్రస్థానం..తరగని అభిమానం బిగ్‌బాస్ సొంతం. ఈ ప్రస్థానం ఇంకో కొత్త చాప్టర్‌కి సాక్ష్యం కాబోతుంది. ఈ సారి మీరు చూడబోయేది బిగ్‌బాస్ దశావతారం' అంటూ సీజన్ 10పై ఆసక్తిని పెంచేశాడు నాగార్జున. ఇక ప్రతి సీజన్ ఏదో ఒక క్యాప్షన్‌తో వచ్చే బిగ్‌బాస్.. ఈ సారి కూడా 'ఆటలో సవాలు కాదు.. ఆటే సవాలు' అనే క్యాప్షన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే షో ఎప్పుడు ప్రారంభం అవుతుంది? కంటెస్టెంట్స్ ఎవరనే విషయాలను మాత్రం ప్రకటించలేదు.

PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314